నవతెలంగాణ
మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట
గురువారం 1 జూన్ 2023

ఐకేపీ వీవోఏల సమ్మె తాత్కాలిక వాయిదా

- మంత్రి దయాకర్‌రావు హామీతో విరమణ..
- ఐకేపీ వీవోఏల సమావేశంలో రాష్ట్ర గౌరవాధ్యక్షురాలు రమ

నవ తెలంగాణ సిద్దిపేట అర్బన్

తమ న్యాయమైన డిమాండ్ల పరిష్కారం కోసం 44 రోజులుగా రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించిన ఐకేపీ వీవోఏల సమ్మెను బుధవారం నుంచి తాత్కాలికంగా వాయిదా వేస్తున్నట్లు ఐకేపీ వీవోఏల సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షురాలు ఎస్వీ రమ ప్రకటించారు. బుధవారం సిద్దిపేటలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ గ్రామీణ పంచాయతీ రాజ్ శాఖ గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు హామీ మేరకు సమ్మెను తాత్కాలికంగా వాయిదా వేస్తున్నట్లు తెలిపారు. సమ్మె విషయంలో మంత్రితో



జరిగిన చర్చలలో సానుకూలంగా స్పందించి డిమాండ్ల పరిష్కారం కోసం కృషి చేస్తామని స్పష్టమైన హామీ ఇవ్వడంతోనే సమ్మెను విరమించినట్లు తెలిపారు. వీవోఏలు కోరినట్లుగా ప్రభుత్వం సానుకూలంగా స్పందించి సమస్యల పరిష్కారానికి చొరవ చూపుతుందని ఆశిస్తున్నామని అన్నారు. ప్రభుత్వం మీద నమ్మకంతో సమ్మెను తాత్కాలికంగా మాత్రమే వాయిదా వేశామని, శాశ్వతంగా విరమించుకోలేదని తెలిపారు. సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం చొరవ చూపకపోతే తిరిగి పోరాటానికి సన్నద్ధమవుతామని అన్నారు. సమావేశంలో సీఐటీయూ జిల్లా అధ్యక్షులు ఎల్లయ్య, కార్యదర్శి గోపాలస్వామి, సహాయ కార్యదర్శి రవికుమార్, ఐకెపి వివో ఏల జిల్లా నాయకులకు కిష్టయ్య, రాజు, కనకయ్య, భవాని, లత ,సుష్మ, లావణ్య, నికిత, మంజుల, యమునా, హాలీ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.



ఏడు కిలోల తరుగు పేరుతో దోపిడీ

- వారం రోజులుగా లారీలు రాక మొలకెత్తుతున్న ధాన్యం
- జాతీయ రహదారిపై రైతుల ధర్నా

నవతెలంగాణ కౌడిపల్లి

'బస్తా ధాన్యానికి ఏడు కిలోల తరుగు పేరుతో దోపిడీ చేస్తున్నారు. వారం రోజులుగా లారీలు రాక ధాన్యం మొలకెతుత్తున్నా పట్టించుకునే వారేలేరు. సమస్యను పరిష్కరించడంలో అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు' అని ఆరోపిస్తూ బుధవారం కౌడిపల్లి జాతీయ రహదారిపై రైతులు మూడు గంటలపాటు ధర్నా చేశారు. ఉదయం 8 నుంచి 10 గంటల వరకు కౌడిపల్లి జాతీయ రహదారిపై ట్రాక్టర్, ముళ్లపొదలు అడ్డంగా పెట్టారు. ధాన్యం రోడ్డుపై కుమ్మరించి నిప్పుటించి ఆందోళన చేశారు. వారం రోజులుగా లారీలు రాకపోవడంతో ఆరబెట్టిన ధాన్యం కల్లాల్లోనే మొలకలు వస్తున్నాయని, 43 కిలోలు కాంటా పెడుతూ సంచికి ఏడు కిలోలు తరుగు తీస్తూ నిలువు దోపిడీ చేస్తున్నారని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. చివరకు సొంత డబ్బులతో లారీలు తెచ్చుకొని సంచికి 15 రూపాయలు ఇస్తూ రైస్ మిల్లుకు తీసుకెళ్తే రైస్ మిల్లు యాజమాన్యం ఇష్టం వచ్చినట్లు ప్రవర్తిస్తూ రైతులను ఇబ్బంది పెడుతున్నారని ఆరోపించారు. రైతులే రైస్‌మిల్లు వద్దకు వెళ్లి ఖాళీ చేయాల్సిన దుస్థితి నెలకొందన్నారు. ఎమ్మెల్యే సొంత ఊర్లోనే ఇలా ఉంటే చిన్న గ్రామాల పరిస్థితి ఏమిటంటూ రైతులు ప్రశ్నించారు. మూడు గంటలపాటు రైతులు జాతీయ రహదారిపై ధర్నా నిర్వహించడంతో కిలోమీటర్ల మేర వాహనాలు నిలిచిపోయాయి. కలెక్టర్, ఎమ్మార్వో వచ్చే వరకు ధర్నా విరమించేది లేదని భీష్మించుకు కూర్చున్నారు. రైతులంటే అధికారులకు ఇంత అలుసా అని వాపోయారు. ప్రజల ఓట్లతో గెలిచిన కేసీఆర్‌కు ప్రజలే బుద్ధి చెబుతారని, ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలు పెట్టినా రైతులకు నష్టమే జరుగుతుందని అన్నారు. కొనుగోలు కేంద్రంలో వడ్లు పోసి రెండు నెలలు కావస్తున్నా టార్పాలిన్ల కిరాయి, సమయం వృథా అవడంతో పాటు వానాకాలం సీజన్ స్టార్ట్ అవుతుందని, ఇప్పటివరకు వడ్లు కొనలేకపోవటం ఏమిటని ఆశ్చర్యం వ్యక్తం చేశారు. బిజెపి జిల్లా నాయకుడు కాజీపేట రాజేందర్, బిజెపి కౌడిపల్లి మండల అధ్యక్షుడు రాకేష్, ఎస్సీ మోర్చ నాయకులు మైపాల్ పాల్గొని రైతులకు మద్దతు తెలిపారు. వారు మాట్లాడుతూ మూడు గంటల నుంచి రైతుల మొర ఎమ్మెల్యే సొంత ఊర్లో వినిపించడం లేదా అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. సమాచారం అందుకున్న కౌడిపల్లి ఎస్సై శివప్రసాద్ రెడ్డి తన సిబ్బందితో వచ్చి రైతులతో మాట్లాడారు. ఎమ్మార్వో వచ్చి లారీలు తెప్పించేలా మాట్లాడతానని హామీ ఇచ్చాక రైతులు ధర్నా విరమించారు. ఎమ్మార్వో వచ్చే వరకు కొనుగోలు కేంద్రంలో ఎస్సైతో పాటు పోలీస్ సిబ్బంది, రైతులు అక్కడే పడిగాపులు కాశారు.

తూతుమంత్రంగా దశాబ్ది ఉత్సవాల సమావేశాలు



సమావేశంలో గురక పెడుతున్న అధికారులు

నవతెలంగాణ కౌడిపల్లి

మండలం దశాబ్ది ఉత్సవాలను తూతుమంత్రంగా నిర్వహిస్తున్నారనే ఆరోపణలున్నాయి. కౌడిపల్లి ఎంపీడీవో కార్యాలయంలో దశాబ్ది ఉత్సవాల నిర్వహణ కోసం అధికారులు సర్పంచులు కార్యదర్శులతో సమావేశం నిర్వహించారు. సమావేశం జరుగుతుండగానే ఈజీఎస్ ఏపీవో పుణ్యాదాస్ ముందు వరుసలో కూర్చుని నిద్రిస్తూ గురుకుపెట్టడం విమర్శలకు తావిస్తోంది. రాష్ట్ర ప్రభుత్వం ఎంతో వైభవంగా 21 రోజుల పాటు దశాబ్ది ఉత్సవాలను నిర్వహించాలని ఆదేశాలు జారీ చేసినప్పటికీ అవేమీ పట్టనట్టుగా.. నాకెందుకులే అన్నట్టు సమావేశంలోనే నిద్రిస్తూ గురకపెట్టారు ఆ అధికారి. ఎంపీపీ రాజునాయక్ అధ్యక్షతన బుధవారం సమావేశం నిర్వహించారు. సమావేశానికి కార్యదర్శులు, ఇద్దరు సర్పంచులు మాత్రమే హాజరయ్యారు. ఎంపీటీసీలు మిగతా సర్పంచులు ఒక్కరు కూడా హాజరు కాలేదు. ఎంపీపీ రాజు నాయక్ మాట్లాడుతూ 21 రోజులపాటు జరిగే కార్యక్రమాలను వివరించారు. ఎంపీడీవో శ్రీనివాస్, తాసిల్దార్ కమలాద్రి, పంచాయతీరాజ్ ఏఈ ప్రభాకర్, అగ్రికల్చర్ ఎ డి ఎ పద్మ డాక్టర్ శ్రీకాంత్,ఎస్సై శివ ప్రసాద్ రెడ్డి పాల్గొన్నారు.

కల్లాల్లో వడ్ల కుప్పలు

- రోడ్లెక్కి అన్నదాతల గగ్గోలు
- నత్తనడకన కొనుగోళ్ల తంతు
- దిగుమతి, ఎగుమతిలో మిల్లర్ల ఇష్టారాజ్యం
- తరుగు పేర నిలువు దోపిడీ
- ముంచుకొస్తున్న ఖరీఫ్ సీజన్
- అకాల వర్షాల వల్ల అపార నష్టం
- స్పీడ్ పెంచాలని కలెక్టర్ల ఆదేశం



కల్లాల్లో వడ్ల రాసులు మూలుగుతున్నాయి. కాంటాలేయక.. వేసిన బస్తాల్ని తీసుకెళ్లక... తీసుకెళ్లినా మిల్లర్లు దించుకోకపోవడంతో రైతులు పడిగాపులు కాస్తున్నారు. అకాల వర్షాలకు అపార నష్టం వాటిల్లింది. ఉన్న పంటను కొనుగోలు చేయకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రోడ్లెక్కి ఆందోళనలు చేసినా కొనుగోళ్లల్లో వేగం పెరగట్లేదు. మిల్లర్లు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు. మొక్కుబడి సమీక్షలు కాకుండా యుద్ధ ప్రాతిపదికన ధాన్యం కొనుగోళ్లు పూర్తి చేయించేందుకు కలెక్టర్లు పూనుకోవాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు.

నవతెలంగాణ-మెదక్ ప్రాంతీయ ప్రతినిధి

ఉమ్మడి మెదక్ జిల్లా వ్యాప్తంగా యాసంగి సీజన్‌లో వరి అధికంగా సాగు చేశారు. 6.5 లక్షల మంది రైతులు 741353 ఎకరాల్లో వరి సాగు చేశారు. ఈ యాసంగి సీజన్ వరి పైర్లకు తెగుళ్లు సోకి పంట దెబ్బతిన్నది. సస్యరక్షణ కోసం రైతులు అదనపు పెట్టుబడులు పెట్టారు. వర్షాల వల్ల 20 శాతం మేర పంట నష్టమేర్పడింది. పండిన ధాన్యమైనా అమ్ముకునే పరిస్థితిలేకపోయే సరికి రైతులు కన్నీరు పెడుతున్నారు. ప్రకృతి వైపరిత్యం వల్ల నష్టపోవడమే కాకుండా మిల్లర్ల దోపిడి వల్ల కూడా రైతులు నష్టపోవాల్సి వస్తుంది. తేమ, తాలు పేరిట అదనపు తూకమేసి దోచుకున్నారు. మిల్లరు తరుగు పేర రైతుల్ని నిలువునా ముంచుతున్నారు. సంగారెడ్డి జిల్లాలో 2.63 లక్షల మంది రైతులు 182136 ఎకరాల్లో వరి వేశారు. సిద్దిపేట జిల్లాలో 2.11 లక్షల మంది 348690 ఎకరాల్లో మెదక్ జిల్లాలో 2.30 లక్షల మంది రైతులు 210527 ఎకరాల్లో వరి సాగు చేశారు. యాసంగీ పంట కావడంతో 90 శాతం ధాన్యం మార్కెట్‌కు వచ్చింది. ఐకేపీ, పీఎసీఎస్ కొనుగోలు కేంద్రాల్లో పోశారు.. తేమ లేకుండా చేసి కాంటా వేసేందుకు సిద్ధం చేసినా కాంటా వేయట్లేదు.

కల్లాల నిండా ధాన్యమే

యాసంగి వరి కోతలు షురూ అయి నెల దాటింది. యంత్రాల ద్వారా కోసిన వెంటనే ధాన్యాన్ని రైతులు కొనుగోలు కేంద్రాల్లో పోసి టోకెన్ తీసుకున్నారు. 17 శాతం తేమ ఉండేలా ఎండబెట్టి కాంటా కోసం సిద్ధం చేసి నెల రోజులైనా కాంటాలు కావట్లేదు. రోడ్ల వెంట ధాన్యం కుప్పలున్నాయి. కల్లాల్లోనూ రాసులున్నాయి. కొనుగోలు కేంద్రాల్లోనూ ఖాళీ స్థలం లేకుండా ధాన్యం కుప్పలే కనిపిస్తున్నాయి. మెదక్ జిల్లాలో 407 కొనుగోలు కేంద్రాలు పెట్టారు. ఇప్పటి వరకు 2.40 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయాల్సి ఉండగా ఇప్పటి వరకు 1.60 లక్షల మెట్రిక్ టన్నులు మాత్రమే కొనుగోలు చేశారు. ఇంకా సగం ధాన్యం కేంద్రాల్లోనే మూలుగుతోంది. సంగారెడ్డి జిల్లాలో 2.03 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేయాల్సి ఉండగా కేవలం లక్ష మెట్రిక్ టన్నులు మాత్రమే కొనుగోలు చేశారు. ఇంకా లక్ష మెట్రిక్ టన్నుల రాసులు కదలని పరిస్థితి ఉంది. సిద్దిపేట జిల్లాలోనూ 3 లక్షల మెట్రిక్ టన్నుల వరకు ధాన్యం పండింది.

తరుగు దోపిడీ

కల్లాల్లో పోసిన కాంటా వేయకపోవడం ఒక సమస్య అయితే కాంటా వేసే సమయంలో మరో సమస్యను సృష్టిస్తున్నారు. 40 కిలోల ధాన్యం తూకమేయాలి. బస్తా కిలో బరువు కలిపి 41 కిలోలతో తూకం వేయాల్సి ఉండగా రైతుల కళ్లు కప్పి తాలు, తేమ, చెత్త తరుగు పేరిట 43 కిలోలకుపైనే తూకం వేస్తున్నారు. అందుకు అంగీకరించని రైతులు రాసుల్ని కాంటా వేయట్లేదు. కాంటా వేసిన ధాన్యం బస్తాల్ని లారీల ద్వారా మిల్లులకు తరలిస్తున్నారు. ఒక్కో లారీలో 750 నుంచి 850 బస్తాల వరకు లోడ్ తీసుకెళ్తున్నారు. అట్టి లోడ్‌ను మిల్లులో దించుకోవాలంటే కనీసం 18 క్వింటాళ్ల వరకు తరుగు కింద తీసేస్తేనే దించుకుంటామని మిల్లర్లు తెగేసి చెబుతున్నారు. తరుగు తీయకపోతే తాము నష్టపోతామని బెదిరిస్తున్నారు. మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట జిల్లాల్లో పండే ధాన్యం నిల్వ చేసే సామర్థ్యం కల్గిన మిల్లులు తక్కువగా ఉన్నాయి. చాలా మిల్లుల్లో స్థలంలేకపోవడం, మిల్లింగ్ చేసే అడ్వాన్డ్ యంత్రాలు కూడా లేవు. మిల్లుల సంఖ్య కూడా సరిపడలేకపోవడంతో ఉన్న మిల్లర్లు డిమాండ్‌గా ఉంటున్నారు. అధికారులు ఎంత చెప్పినా పట్టించుకోవట్లేదు.

రోడ్లెక్కుతున్న అన్నధాతలు

సంగారెడ్డి, మెదక్ జిల్లాల్లో ధాన్యం కొనుగోలు సమస్య తీవ్రంగా ఉంది. సకాలంలో కాంటాలేయకపోవడం, రవాణా చేయకపోవడం, తరుగు అధికంగా తీయడం వంటి సమస్యలపై ఆగ్రహించిన రైతులు రోడ్లెక్కి ఆందోళనలు చేస్తున్నారు. నర్సాపూర్, తూప్రాన్‌లో ధాన్యం రోడ్లపై పోసి నిప్పంటించి నిరసన తెలిపారు. ఆందోల్‌లో నాందేడ్ హైవేపై రాస్తారోకో చేశారు. కొండాపూర్, సదాశివపేట, పుల్కల్, ఆందోల్, హత్నూర, కౌడిపల్లి, నర్సాపూర్, తూప్రాన్ వంటి ప్రాంతాల్లో రైతులు ఆందోళనలు, నిరసనలు వ్యక్తం చేశారు.

రైతు కందని డబ్బులు

ధాన్యం అమ్ముకున్న రైతులకు డబ్బులు పడట్లేదు. మూడు రోజుల్లో రైతుల ఖాతాల్లో డబ్బులు జమ చేస్తామని 15 రోజులైనా వేయట్లేదు. మెదక్ జిల్లాలో 103800 మంది రైతుల ఖాతాల్లో రూ.90 కోట్ల మేర జమ చేశారు. సంగారెడ్డి జిల్లాలో రూ.200 కోట్ల విలువ చేసే ధాన్యాన్ని కొనుగోలు చేశారు. ఇప్పటి వరకు కేవలం 150 కోట్లు మాత్రమే జమ చేశారు.

ముంచుకొస్తున్న ఖరీఫ్ సీజన్

ఈ ఏడాది ముందస్తు ఖరీఫ్‌కు వెళ్లాలని అధికారులు చెబుతున్నారు. ఇప్పటికే వేసవి దుక్కులు దున్నారు. వరి నార్లు పోసేందుకు నారుమడి తయారు చేసుకుంటున్నారు. ముందస్తు సాగుకు అవసరమైన విత్తనాలు, ఎరువులు సేకరించుకునేందుకు పెట్టుబడి అవసరం, యాసంగీ పొలం దున్నిన ట్రాక్టర్ కిరాయిలు చెల్లిస్తే తప్ప ఖరీఫ్‌లో పొలం దున్నని పరిస్థితి ఉంది. ధాన్యం డబ్బులు చేతికందకపోవడంతో రైతులు అప్పులు చేస్తున్నారు.

రాష్ట్రంలో వచ్చిన మార్పును ప్రజలకు వివరించండి

ఆర్థిక, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి హరీశ్‌రావు

నవ తెలంగాణ - సిద్దిపేట

2014కు ముందు... రాష్ట్రం ఏర్పడిన తర్వాత జరిగిన అభివృద్ధిని, రాష్ట్రంలో వచ్చిన మార్పులను దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా ప్రజలకు వివరిద్దామని రాష్ట్ర ఆర్థిక, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి హరీశ్‌రావు అన్నారు. దశాబ్ది ఉత్సవాల నిర్వహణపై జిల్లా కేంద్రమైన సిద్దిపేట విపంచి ఆడిటోరియంలో బుధవారం నియోజకవర్గ స్థాయి సన్నాహక సమావేశం నిర్వహించారు. సమావేశానికి జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్, అడిషనల్ కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, నియోజకవర్గ స్థాయి ప్రజాప్రతినిధులు, అన్ని శాఖల జిల్లా అధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ సిద్దిపేటలో జరిగే వేడుకలు రాష్ట్రానికే ఆదర్శంగా నిలవాలన్నారు. 21 రోజులు దశాబ్ది ఉత్సవాల పండుగలో ప్రజలను భాగస్వామ్యం చేస్తూ.. నాడు-నేడు సీఎం కేసీఆర్ హయాంలో జరిగిన అభివృద్ధి గురించి వివరించాలన్నారు. గతంలో తాగు, సాగునీటి కోసం కష్టాలు ఉండేవని, మహారాష్ట్రలో ఇప్పటికీ తాగునీరు సరఫరా ఇబ్బందులు ఉన్నాయని, పక్క రాష్ట్రాలతో పోల్చితే తెలంగాణ చాలా అభివృద్ధి చెందిందనే విషయాన్ని క్షేత్రస్థాయిలో ప్రజలకు చెప్పాలన్నారు. డబుల్ ఇంజన్ సర్కారు ఉత్తరప్రదేశ్, గుజరాత్ చిట్ట చివరి స్థానంలో ఉన్నాయన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర చివరి ముఖ్యమంత్రి కిరణ్ కుమార్ రెడ్డి విద్యుత్ మీద చేసిన వ్యాఖ్యలు వీడియో క్లిప్పింగ్స్ ప్రదర్శిస్తూ.. ఇప్పుడు



తెలంగాణ స్వరాష్ట్రంలో జరిగిన ప్రగతి గురించి వివరిద్దామన్నారు. నీటి గోస, వ్యధ గురించి, మిషన్ కాకతీయ పథకం ద్వారా సాధించిన చెరువుల విజయాలు గురించి వివరిద్దామన్నారు. జిల్లాల పునర్విభజన, పలు ప్రభుత్వ శాఖలు సంస్కరణల ద్వారా కొత్త జిల్లా ఏర్పాటు, జిల్లా కార్యాలయాలు వచ్చాయన్నారు. సాహిత్య దినోత్సవ పండుగ సందర్భంగా కవులు, రచయితలకు, సాహితీవేత్తలకు, కళలకు నిలయంగా ఉన్న సిద్దిపేటలో ఈ సాహిత్య దినోత్సవ వేడుకలు నిర్వహిద్దామన్నారు. సాధారణ వర్షపాతం కంటే ఈ సంవత్సరం నలభై శాతం తక్కువగా వర్షం కురిసే అవకాశాలు ఉన్నాయని రైతులు, ప్రజలు దీనిని అవగాహన చేసుకోవాలన్నారు. జూన్ 22 చివరి రోజున సిద్దిపేట నియోజకవర్గ పరిధిలోని జనరల్ బాడీ సమావేశం ఏర్పాటు చేసి తెలంగాణ అమరుల వీరులకు రెండు నిమిషాలు మౌనం పాటిద్దామన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ధ్యాన మందిరం నిర్మాణ పనులకు శంకుస్థాపన

నవతెలంగాణ-సదాశివపేట

మండలంలోని నందికంది గ్రామంలోని రామలింగేశ్వర ఆలయం ప్రాంగణంలో రూ.25 లక్షలతో నిర్మించనున్న ధ్యాన మందిరం నిర్మాణ పనులకు రాష్ట్ర హ్యాండ్లూమ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ చింతా ప్రభాకర్ బుధవారం టెంకాయ కొట్టి పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఇటీవలే మంత్రి తన్నీరు హరీశ్‌రావు ఈ గుడికి వచ్చిన సందర్భంలో.. గ్రామ సర్పంచ్, ఎంపీటీసీ, ఆలయ కమిటీ సభ్యులు ఆలయ అభివద్ధి గురించి నిధులు కావాలని కోరగా.. వెంటనే రూ.25 లక్షలు ప్రొసీడింగ్ ఇచ్చారన్నారు. ఈ పురాతనమైన ఆలయాన్ని అభివద్ధి చేసుకోవడానికి ముందుకు వచ్చినందుకు నందికంది గ్రామ ప్రజలు ప్రత్యేక అభినందనలు తెలిపారు. అంతేకాకుండా అభివద్ధికి రూ.15 లక్షలు తక్కువ పడుతున్నాయని చింతా ప్రభాకర్‌కు తెలపగా.. అవి కూడా మంజూరు చేస్తానని మాట ఇచ్చారు. ఇందుకు కాను గ్రామ సర్పంచ్ కుందేన రాజు ఘనంగా శాలువాతో పూలమాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కుందేన రాజు, ఎంపీటీసీ సునీత




సుధాకర్, ఎంపీపీ తొంట యాదమ్మ కిష్టయ్య, సొసైటీ చైర్మన్ రత్నాకర్ రెడ్డి, దీపక్, పార్టీ మండలాధ్యక్షులు పెద్ద గొల్ల ఆంజనేయులు, ఎంపీటీసీ అహ్మద్, సర్పంచుల ఫోరం అధ్యక్షులు మునిగే నవీన్, సర్పంచులు నల్లల కుమార్, దశరథ్, శేఖర్, అశోక్, చంద్రశేఖర్, మాజీ ఎంపీటీసీ పేట శ్రీనివాస్, విజయ భాస్కర్ రెడ్డి, అంజన్న, వర్కల రాజు, గ్రామ శాఖ అధ్యక్షులు రాము, రాఘవేందర్, సర్వేశ్వర్, నరసింహారెడ్డి, ప్రవీణ్ గౌడ్, ఆలయ కమిటీ సభ్యులు గ్రామ పెద్దలు తదితర నాయకులు పాల్గొన్నారు.

నకిలీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు

నవతెలంగాణ-చేర్యాల

విత్తన డీలర్లు రైతులకు నకిలీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు తప్పవని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి శివ ప్రసాద్ తెలిపారు. మండల కేంద్రంలోని రైతు వేదిక లో బుధవారం చేర్యాల, కొమురవెల్లి, మద్దూరు మండలాల విత్తన డీలర్ల కు అవగాహన సదస్సు నిర్వహించారు. సదస్సులో శివ ప్రసాద్ మాట్లాడుతూ నాసిరకం పురుగుమందులు, ఎరువులు విక్రయిస్తే కఠిన చర్యలతోపాటు పిడి యాక్ట్ కింద కేసు నమోదు చేసి సంబంధిత డీలర్ లైసెన్స్ రద్దు చేస్తామన్నారు. ఈ



సదస్సులో ఏడీఏ టీ. రాధిక,చేర్యాల మున్సిపల్ చైర్ పర్సన్ అంకుగారి స్వరూప రాణి, జిల్లా రైతుబంధు సమన్వయ సమితి సభ్యులు అంకుగారి శ్రీధర్ రెడ్డి, చేర్యాల, మద్దూరు, కొమురవెల్లి మండలాల వ్యవసాయ శాఖ అధికారులు అధికారులు అఫ్రోజ్, నరేష్, రామకృష్ణ, డీలర్లు పాల్గొన్నారు.

పటాన్‌చెరు మార్కెట్‌యార్డ్‌లో

కమిషన్ ఏజెంట్ లైసెన్స్ జారీలో అవకతవకలు

- కాంగ్రెస్ పార్టీ పట్టణ, ఐఎన్టీయూసీ జిల్లా అధ్యక్షులు కొల్కూరి నర్సింహ రెడ్డి
- లైసెన్స్‌కు మూడు నుంచి ఆరు లక్షల వరకు వసూలు
- విజిలెన్స్ అవినీతి అధికారులతో విచారణ చేపట్టాలి
- రాష్ట్ర వ్యవసాయ మార్కెటింగ్ సంచాలకులు జి లక్ష్మీబాయికి ఫిర్యాదు



నవతెలంగాణ-పటాన్‌చెరు

పటాన్‌చెరు పట్టణంలోని మార్కెట్ యార్డులో కమిషన్ ఏజెంట్ లైసెన్స్‌ల జారీలో కోట్లల్లో అవకతవకలు జరిగాయని కాంగ్రెస్ పార్టీ పట్టణ, ఐఎన్టీయూసీ జిల్లా అధ్యక్షులు కొల్కూరి నరసింహారెడ్డి ఆరోపించారు. మార్కెట్ యార్డ్‌లో జరిగిన అవకతవకలపై విజిలెన్స్ అధికారులతో విచారణ చేయించాలని బుధవారం రాష్ట్ర డైరెక్టర్ ఆఫ్ మార్కెటింగ్ అధికారికి ఫిర్యాదు చేశారు. అనంతరం పటాన్‌చెరులో ఆయన మాట్లాడుతూ.. పటాన్‌చెరు నియోజకవర్గ కేంద్రంలో ఎంతో ఆర్భాటంగా ప్రారంభించిన వ్యవసాయ మార్కెట్ యార్డులో కమిషన్ మరియు ట్రేడ్ లైసెన్స్ వ్యాపారులకు సంబంధించిన 75 దుకాణాలకును గాను సుమారు 360 లైసెన్సులు ఎలా ఇస్తారని ప్రశ్నించారు. ఒక్కరి వద్ద లైసెన్సుకు 3 నుంచి 6 లక్షల వరకు వసూళ్లు చేశారని.. లైసెన్సుల రెన్యువల్‌కు ఒక్కొకరి వద్ద 50 వేల లంచం తీసుకుంటున్నారన్నారు. దుకాణం ఉన్న లేకున్నా నేలకు రూ.8 వేల అద్దె కట్టాల్సిన పరిస్థితి ఉందని వ్యాపారులే బాహాటంగా అంటున్నారన్నారు. ప్లాస్టిక్ క్యారీ సంచులు సైతం ఒక్కరే సప్లై చేయాలని.. చివరికి అతన్ని కూడా వదలడం లేదని సొంత కమిటీ లోని డైరెక్టర్లు బాహాటంగా అంటున్నారంటే ఎంత అవకతవకలకు పాల్పడుతున్నారో అర్థమవుతుందన్నారు. ట్రేడ్ లైసెన్సులు కేవలం రాష్ట్ర డైరెక్టర్ కార్యాలయం ద్వారానే అది కూడా ఆన్‌లైన్ ద్వారానే ఇవ్వాలని ఉన్నప్పటికీ ఇక్కడి అధికారులు ట్రేడ్ లైసెన్సులు ఏ విధంగా ఇచ్చారో వారికే తెలియాలన్నారు. రైతులు పండించిన కూరగాయలు అమ్ముకోకుండా ఇతర వ్యాపారులతో కుమ్మకు అయి రైతులను నష్ట పరుస్తున్నారన్నారు. ప్రజలు కూరగాయలు కొనేందుకు వచ్చిన ప్రజల నుండి ఏ మార్కెట్లో లేనివిధంగా ముక్కు పిండి మరి పార్కింగ్ ఫీజును వసూలు చేయడం సిగ్గు చేటన్నారు. ఇప్పటికైన వసూళ్ల చేసిన లైసెన్సుల కోట్లాది రూపాయలను తిరిగి ఇచ్చేయాలని లంచాలను అరికట్టి ప్రజా అవసరాల ను ఉచిత పార్కింగ్.మూత్రశాలను కొనసాగించాలని డిమాండ్ డిమాండ్ చేశారు. అదేవిధంగా ట్రేడ్ మరియు కమిషన్ లైసెన్సుల జారీలో జరిగిన అవకతవకలపై పూర్తి స్థాయిలో విచారణ చేపట్టి బాధితులకు న్యాయం చేయాలని లేని పక్షంలో కాంగ్రెస్ పార్టీ అధ్వర్యంలో రాష్ట్ర డైరెక్టర్ ఆఫ్ మార్కెటింగ్ శాఖ కార్యాలయాన్ని ముట్టడిస్తామని ఈ సందర్భంగా ఆయన హెచ్చరించారు.

వెంకటాపూర్ సర్పంచ్ కొడుకు కిటిరెడ్డి అరాచకాలు

- నిరుపేద మహిళ ఇల్లును డోజర్‌తో కూల్చివేత
- అతని దౌర్జన్యాలను అరికట్టాలని పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు



నవతెలంగాణ-నంగునూరు

నంగునూరు మండలం వెంకటాపూర్ గ్రామ సర్పంచ్ భాగ్యలక్ష్మి కుమారుడు కోటిరెడ్డి అరాచకాలకు పాల్పడుతూ నిరుపేద మహిళకు చెందిన ఇల్లును కూల్చి వేశారని ఆవేదన వ్యక్తం చేస్తూ బుధవారం రాజగోపాల్ పేట పోలీస్ స్టేషన్లో బాధితురాలు ఫిర్యాదు చేశారు. ఇందుకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి.. ఆ గ్రామానికి చెందిన నిరుపేద మహిళ రంగు మల్లవ్వ గ్రామపంచాయతీ పక్కనే తన సొంత స్థలంలో 20 సంవత్సరాల క్రితం రేకుల ఇల్లు నిర్మించుకొన్నారు. ఇక్కడ బతుకుదెరువు లేకపోవడంతో కొన్నాళ్లు హైదరాబాద్ వెళ్లి కూలీనాలి చేసుకొని బతుకుతున్నారు. ఆమెకు సంబంధించిన ఖాళీ స్థలం రేకుల ఇల్లు గ్రామపంచాయతీ పక్కనే ఉండడంతో ఆ భూమిని ఎలాగైనా కబ్జా చేయాలనే ఉద్దేశంతో గ్రామానికి చెందిన బీఆర్ఎస్ సర్పంచ్ భాగ్యలక్ష్మి కుమారుడు రేకులపల్లి కోటిరెడ్డి తన అనుచరులతో వెళ్లి మంగళవారం రాత్రి 10 గంటల తర్వాత గ్రామపంచాయతీ డోజర్‌తో ఇంటిని కూల్చివేశారు. బాధితురాలు వారం రోజులుగా గ్రామంలోనే ఉంటూ ఇటీవల వర్షాలకు రేకులు పగిలిపోయి... దర్వాజాలు చెదలు పట్టి పుచ్చిపోవడంతో వాటిని మరమ్మతు చేయించుకుని ఇంట్లో ఉండేందుకు సిద్ధం చేసుకున్నారు. పాత గోడలపై రేకులు వేసుకొని ప్యాచ్ వర్క్ చేయించుకుని ఉండేందుకు సిద్ధమవుతున్న తరుణంలో రాత్రికి రాత్రి కోటిరెడ్డి తన అనుచరులతో వచ్చి కూల్చివేశారని తెలిపారు. గ్రామపంచాయతీ పక్కనే ఉన్న ఖాళీ స్థలం ఇంటిని కబ్జా చేసేందుకే తన అనుచరులతో ఇంటిని ధ్వంసం చేసి ఆస్తి నష్టం కలిగించారని బాధితురాలు ఆవేదన వ్యక్తం చేశారు. వెంకటాపూర్ గ్రామానికి చెందిన రేకులపల్లి కోటిరెడ్డి, రేకులపల్లి భాస్కర్ రెడ్డి, పులిగిల్ల చంద్రయ్య, బొమ్మిడి కర్ణాకర్ రెడ్డి పై కేసు నమోదు చేశామని ఎస్ఐ రాజు గౌడ్ తెలిపారు.

ఏం సాధించారని దశాబ్ది ఉత్సవాలు



నవ తెలంగాణ - సిద్దిపేట

నీళ్లు, నిధులు, నియామకాల కోసం సాగిన తెలంగాణ ఉద్యమ ఆకాంక్షలను నెరవేర్చడంలో సీఎం కేసీఆర్ పూర్తిగా విఫలమయ్యారని, రాష్ట్రంలో ఏం సాధించారని దశాబ్ది ఉత్సవాలు నిర్వహిస్తారని ఎన్ఎస్‌యుఐ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ అజ్మత్ ప్రశ్నించారు. బుధవారం ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు నాటికి రూ 50వేల కోట్లు ఉన్న అప్పు , నేడు రూ.5.50 లక్షల కోట్లకు చేర్చి తెలంగాణ లో పుట్టబోయే ప్రతి బిడ్డ పై రూ1.25 లక్షల భారం మోపరని అని అన్నారు. నీళ్లకు సంబంధించి కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మించమని ఆర్భాటంగా చెప్పుకోవడమే తప్ప, డిస్ట్రిబ్యూటరీ ఛానళ్ల నిర్మాణం చేపట్టలేదన్నారు. ఉద్యోగాల కల్పనలో కూడా అన్ని లీకేజీలే అని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలోనే అన్ని వర్గాల వారు అభివృద్ధి చెందారని, వచ్చేది కూడా కాంగ్రెస్ ప్రభుత్వం అని అన్నారు.

తల్లి పట్ల అసభ్యంగా ప్రవర్తించాడని వ్యక్తి హత్య



నవతెలంగాణ-ఝరాసంగం

గతంలో తమతో గొడవ పెట్టుకున్న ఓ వ్యక్తి.. తాజాగా తమ తల్లితో అసభ్యంగా ప్రవర్తించాడనే కోపంతో ఓ వ్యక్తిని ఇద్దరు యువకులు బండరాయితో కొట్టి హతమార్చారు. ఈ ఘటన మండల పరిధిలోని జొనెగాం గ్రామంలో మంగళవారం రాత్రి జరిగింది. పోలీసులు, గ్రామస్తుల తెలిపిన వివరాల ప్రకారం... గ్రామానికి చెందిన బేగరీ ఎల్లయ్య (50) మంగళవారం రాత్రి గ్రామంలోని దర్గా వద్ద రమేష్, దుర్గా ప్రసాద్‌ల తల్లి పట్ల అసభ్యంగా ప్రవర్తించాడు. అయితే ఎల్లయ్యతో గతంలోనూ వారికి గొడవ జరిగింది. దీంతో కోపోద్రిక్తులైన వారు ఇంటి ముందు వాకిట్లో నిద్రిస్తున్న ఎల్లయ్య తలపై బండరాయి ఎత్తేసి కర్రలతో కొట్టారు. తలకు బలమైన గాయాలవడంతో 108 వాహనంలో జహీరాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి ఎల్లయ్యను తరలించారు. వైద్యులు పరిశీలించి అప్పటికే అతడు మతి చెందినట్టు నిర్ధారించారు. విషయం తెలిసి స్థానిక పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని పరిశీలించారు. మతుడి తమ్ముడు నాగయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినట్టు జహీరాబాద్ రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ నోముల వెంకటేష్, ఏఎస్ఐ క్రిష్ణయ్య తెలిపారు. కాగా రమేష్, దుర్గా ప్రసాద్‌లను పట్టుకుని రిమాండ్‌కు తరలించామని, మరో ఇద్దరు అనుమానితులు పరారీలో ఉన్నట్టు డీఎస్పీ, సీఐ చెప్పారు.

నవతెలంగాణ సంగారెడ్డి 2
గురువారం 01 జూన్ 2023

ఎమ్మెల్యే జీఎంఆర్ ఆర్థిక సాయం



నవతెలంగాణ-జిన్నారం

మండలంలోని జగంపేట గ్రామ వీఆర్‌ఏ బోయిని రమేష్ తల్లి బోయిని లక్ష్మి మృతి చెందింది. ఈ విషయం తెలుసుకున్న పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి.. మృతురాలి అంత్యక్రియల సహాయార్థం రూ.15వేల ఆర్థిక సాయాన్ని అందించారు. ఈ మేరకు సదరు కుటుంబానికి జంగంపేట గ్రామ సర్పంచ్ వెంకటయ్య ఉప సర్పంచ్ గోవర్ధన్‌రెడ్డి, శంకరప్ప, నర్సారెడ్డి, జంగంపేట్ బీఆర్ఎస్ అధ్యక్షులు గంగారెడ్డి, నరసింహులు ఈశ్వర య్య, పెంటయ్య, యాదగిరి బృందం 15వేల రూపాయలు స్వయంగా అందించారు. ఈ కార్యక్రమంలో జంగంపేట గ్రామస్తులు పాల్గొన్నారు.

ఎల్గోయి టు అల్గోల్ రోడ్డుకు మహర్దశ



నవతెలంగాణ-ఝరాసంగం

మండల పరిధిలోని ఎల్గోయి గ్రామంలో బీటీ రోడ్డు పనులను బుధవారం జహీరాబాద్ ఎమ్మెల్యే మాణిక్‌రావు, ఉమ్మడి మెదక్ జిల్లా డీసీఎంఎస్ చైర్మన్ మల్కాపురం శివకుమార్‌లు ప్రారంభించారు. 10 కిలోమీటర్ల దూరానికి రూ.170 కోట్ల నిధులు వెచ్చించి నూతనంగా బీటీ రోడ్డు పనులను వేస్తున్నట్టు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీడీసీ చైర్మెన్ ఉమాకాంత్ పాటిల్, బీఆర్ఎస్ మండలాధ్యక్షులు రాచయ్య స్వామి, రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షులు సుభాష్ రావు, మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు జగదీశ్వర్, మండల మైనార్టీ సెల్ అధ్యక్షులు అజీజ్, సొసైటీ చైర్మన్ గౌసోద్దీన్, ఎంపీటీసీలు విజేందర్ రెడ్డి, రాజు, సర్పంచ్ ఓం ప్రకాష్ పాటిల్, మాజీ ఎంపీటీసీ మొగులయ్య, పీఆర్ ఏఈ క్రిష్ణ, నాయకులు ఎజస్ బాబా, నర్సింలు పాటిల్ తదితరులు పాల్గొన్నారు.



పండుగ వాతావరణంలో దశాబ్ది ఉత్సవాలు నిర్వహించాలి

నవతెలంగాణ-సంగారెడ్డి

పండుగ వాతావరణంలో తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలు నిర్వహించాలని ఎస్.హెచ్.డి.సి చైర్మెన్ చింత ప్రభాకర్ అన్నారు. బుధవారం తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా నియోజకవర్గ స్థాయి ప్రజా ప్రతినిధులు , అధికారులతో ఆర్డీవో రవీందర్ రెడ్డి అధ్యక్షతన సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా చింత ప్రభాకర్ హాజరై మాట్లాడారు. ప్రభుత్వం వేడుకలను ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తుందన్నారు. అధికారులకు అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించాలనీ సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ బొంగుల విజయలక్ష్మి, జెడ్పీటీసీ కొండల్ రెడ్డి, కొండాపూర్ ఎంపీపీ మనోహర్ రెడ్డి, విజయేందర్ రెడ్డి నియోజకవర్గస్థాయి ప్రజాప్రతినిధులు అధికారులు పాల్గొన్నారు.

నెల రోజులపాటు 30, 30(ఎ) పోలీసు యాక్ట్ అమలు

నవతెలంగాణ-సంగారెడ్డి



జిల్లాలో శాంతి భద్రతలను దృష్టిలో వుంచుకొని నెల రోజుల పాటు (జూన్ 1వ నుండి 30 వరకు) జిల్లా వ్యాప్తంగా 30, 30(ఎ) పోలీసు యాక్ట్-1861 అమలులో ఉంటుందని జిల్లా ఎస్పీ యం.రమణ కుమార్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. కావున పోలీసుల, అధికారుల ముందస్తు అనుమతి లేనిది సంగారెడ్డి జిల్లా ప్రజలు, ప్రజా ప్రతినిధులు ధర్నాలు, రాస్తారోకోలు, నిరసనలు, ర్యాలీలు, పబ్లిక్ మీటింగ్‌లు, సభలు, సమావేశాలు నిర్వహించొద్దన్నారు. ప్రజా ధనానికి నష్టం కల్గించే, చట్ట వ్యతిరేక కార్యకలాపాలు చేపటొద్దన్నారు. జిల్లా ప్రజలు, ప్రజాప్రతినిధులు, వివిధ సంఘాల నాయకులు ఈ విషయంలో పోలీసు వారికి సహకరించవలసిందిగా కోరారు. అనుమతి లేకుండా పై చర్యలకు పాల్పడితే సంబంధిత వ్యక్తులపై చట్టరిత్య కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.



దశాబ్ది ఉత్సవాలను విజయవంతం చేయండి

నవతెలంగాణ-వట్‌పల్లి

మండలంలో రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలను కార్యకర్తలు కలిసికట్టుగా పనిచేసి విజయవంతం చేయాలని ఆందోల్ ఎమ్మెల్యే క్రాంతి కిరణ్ పిలుపునిచ్చారు. బుధవారం మండల కేంద్రంలో ముఖ్య నాయకులతో సమావేశమయ్యారు. ఈ కార్యక్రమంలో మండల రైతు సమన్వయ సమితి అధ్యక్ష అశోక్ గౌడ్, సర్పంచ్ దీప్లా నాయక్, పిఎసిఎస్ డైరెక్టర్ బుద్ధి రెడ్డి, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు నర్సింలు, బసవరాజ్ తదితరులు పాల్గొన్నారు.

హెూతి(కే) గురుకులంలో అధ్యాపకుల పోస్టులకు ఆహ్వానం

నవతెలంగాణ-జహీరాబాద్

జహీరాబాద్ పట్టణం హెూతి(కే)లో గల గురుకుల పాఠశాల కళాశాలలో బోధించుటకు అధ్యాపకుల పోస్టులు ఖాళీగా ఉన్నాయని కళాశాల ప్రిన్సిపల్ విజయలక్ష్మి తెలిపారు. ఫిజిక్స్, కెమిస్ట్రీ, జువాలజీ అధ్యాపకుల పోస్టులు ఖాళీగా ఉన్నాయన్నారు. పాఠశాలలో ఇంగ్లీష్ ,సోషల్ స్టడీస్, జువాలజీ పోస్టులు ఖాళీగా ఉన్నాయని.. అర్హులైన వారు ఈనెల నాలుగో తేదీ వరకు స్థానిక జూనియర్ కళాశాలలో దరఖాస్తులు చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు.



మృతురాలి కుటుంబానికి రూ.5 వేల ఆర్థిక సాయం

నవతెలంగాణ-జోగిపేట

జోగిపేట పట్టణానికి చెందిన ఆరే కటిక కులస్తులు దుర్గాజీ భార్య అనారోగ్యంతో ఇటీవలే మృతి చెందింది. కాగా మృతురాలి కుటుంబానికి అందోల్-జోగిపేట మున్సిపల్ 17వ వార్డు కౌన్సిలర్ ఆకుల చిట్టిబాబు రూ.5 వేల సాయాన్నిబుధవారం అందజేశారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపాన్ని తెలిపారు.

గొల్ల కురుమ సంఘం నూతన కమిటీ ఎన్నిక



విట్టల్



నాగయ్య

నవతెలంగాణ-వట్‌పల్లి

మండలంలోని మేడుకుంద గ్రామంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు ఖర్చు రావు ఆధ్వర్యంలో బుధవారం కాంగ్రెస్ పార్టీ గొల్ల కురుమ సంఘం కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా ఖాదిరబాద్ విట్టల్, ఉపాధ్యక్షులుగా మాజీ సర్పంచ్ కర్రేనోళ్ల నాగయ్యలు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కురుమ సంఘానికి అన్నివేళలా అండగా ఉంటామని.. పార్టీ ఆదేశానుసారంగా గ్రామ పార్టీ అధ్యక్షుల సారథ్యంలో పార్టీ అభివృద్ధికి కృషి చేస్తామన్నారు. తమ ఎన్నికకు కృషిచేసిన గ్రామపార్టీ అధ్యక్షులకు, కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు.

కానిస్టేబుల్ ఫలితాల్లో బుదేరా గురుకుల విద్యార్థుల ప్రతిభ

నవతెలంగాణ-మునిపల్లి

మండలంలోని బుదేరా గురుకుల డిగ్రీ కళాశాలకు చెందిన ద్వితీయ, తృతీయ సంవత్సరానికి చెందిన 14 మంది విద్యార్థినులు కానిస్టేబుల్ పరీక్షల ఫలితాల్లో ఉత్తీర్ణత సాధించినట్టు ప్రిన్సిపాల్ అరిఫా తెహసిన్ తెలిపారు. కానిస్టేబుల్ పరీక్షల ఫలితాల్లో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు ప్రిన్సిపాల్ మరియు కళాశాల అధ్యాపక బృందం అభినందనలు తెలిపారు.

భూతగదా విషయంలో ఓ మహిళపై దాడి

నవతెలంగాణ-మునిపల్లి

భూ తగాదా విషయంలో ఓ మహిళపై చేసిన ఘటన మునిపల్లి మండలం మేళాసంఘం గ్రామంలో చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన గుర్రాల శివకుమార్ భార్య కిష్టమ్మతో పెద్దగుల్ల నర్సింలు గొడవ పడి.. ఆమెపై రాళ్లతో దాడి చేసి గాయపరిచాడు. అనంతరం ఆమెను చికిత్స నిమిత్తం సదాశివపేట నుండి సంగారెడ్డికి తరలించారు. సంగారెడ్డి నుంచి ప్రస్తుతం హైదరాబాద్‌లోని ప్రైవేట్ హాస్పిటల్ తరలించగా.. ఐసీయూలో చికిత్స పొందుతున్నది. ప్లాస్టిక్ సర్జరీ చేయాలని డాక్టర్లు చెప్పినట్టు ఆమె భర్త శివకుమార్ తెలిపారు.

దశాబ్ది ఉత్సవాలు పకడ్బందీగా చేయాలి

- జిల్లా కలెక్టర్ డాక్టర్ శరత్

నవతెలంగాణ-సంగారెడ్డి



రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల ఏర్పాట్లను పకడ్బందీగా చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ శరత్ సంబంధిత అధికారులను ఆదేశించారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల ఏర్పాటు పై నియోజకవర్గ స్థాయి ప్రత్యేక అధికారులు, సుపర్వైజరీ సభ్యులతో కలెక్టర్ శరత్ తన చాంబర్‌లో బుదవారం సమావేశం నిర్వహిం చారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. జూన్ 02 నుండి 22 వరకు జరిగే తెలంగాణ రాష్ట్ర అవత రణ దశాబ్ది ఉత్సవాల ఏర్పాట్లు త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. నియోజకవర్గం వారీగా ప్రభుత్వ పథకాల లబ్ధిదారుల వివరాలు అందజేయాలన్నారు. నియోజక వర్గంలో ఉత్సవాలు జరపడానికి అనువైన వసతులను పరిశీ లించాలన్నారు. ఎలాంటి ఇబ్బందులు కలగకుండ ఫంక్షన్ హాల్స్ లాంటివి ఏర్పాటు చేసుకోవాలని అధికారులకు సూచించారు. ఉత్సవాలకు తరలివచ్చే ప్రజలకు అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేయాలన్నారు. అన్ని శాఖల సమన్వ యంతో దశాబ్ది ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలని, అందుకు అనుగుణంగా ఆయా అధికారులు బాధ్యతగా తమ విధులు నిర్వహించాలని అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో అడిషనల్ కలెక్టర్ వీరారెడ్డి , జిల్లా పరిషత్ సీఈఓ ఎల్లయ్య, డీఎంఅండ్ఎచ్ఓ గాయత్రీ, డీఎం సివిల్ సప్లయి సుగుణ బాయి, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

వ్యాపారాభివృద్ధిలో కృత్రిమమేథదే కీలక భూమిక



నవతెలంగాణ-పటాన్‌చెరు

ఉత్పత్తి అభివృద్ధి ప్రక్రియలను మెరుగుపరచడానికి, మార్కెట్‌ను వేగవంతం చేయడానికి, పోటీతత్వాన్ని పొందేందుకు స్టార్టప్‌లు కృత్రిమమేథను వినియోగిస్తున్నాయని ప్రొడక్ట్ డెవలప్ మెంట్ లో ప్రముఖ ఇన్నోవేటర్ చైతన్య ముప్పాల చెప్పారు. గీతం వర్సిటీలోని వెంచర్ డెవలప్మెంట్ సెంటర్ (వీడీసీ) ఆధ్వర్యంలో గత ఆరు రోజులుగా నిర్వహిస్తున్న కార్యక్రమంలో భాగంగా బుధవారం ఆయన 'కృత్రిమ మేథ భవిత, ఉత్పత్తి అభివృద్ధి మెలకువల'పై విద్యార్థులకు దిశా నిర్దేశనం చేశారు. ఉత్పత్తి అభివృద్ధి భవిష్యత్తును అంచనా వేయడానికి బహుళజాతి కంపెనీలు కృత్రిమమేథ (ఏఐ)ను ఎలా వినియోగిస్తారో ఆయన వివరించారు. మనదేశంలో కూడా ఉత్పత్తి అభివృద్ధిలో కృత్రిమమేథ సామర్థ్యాన్ని విరివిగా వినియోగిస్తున్నారని చెప్పారు. ఏఐ అల్గారిథమ్ ద్వారా విస్తారమైన డేటాను వర్ధమాన వ్యవస్థాపకులు ఎలా విశ్లేషించాలో చైతన్య వివరించారు. ఏఐ ఆధారిత విశ్లేషణలను ఉపయోగించడం ద్వారా స్టార్టప్‌లు, ఉత్పత్తి అభివృద్ధిలో మరింత సమాచారంతో నిర్ణయాలు తీసుకోవచ్చని, తద్వారా నిర్దిష్ట వినియోగదారుల అవసరాలకు అనుగుణంగా ఉత్పత్తులను రూపొందించవచ్చని ముప్పాల విశదీకరించారు. విద్యార్థుల స్టార్టప్ ల కోసం 'రెడీ-సెట్-గో' అనే ప్రీ-ఇంక్యుబేషన్ కార్యక్రమాన్ని %చీఖక్ష్మీణము% ప్రోగ్రామ్ మేనేజర్ కునాల్ గిర్ నిర్వహించారు. యువ పారిశ్రామికవేత్తలకు అవసరమైన, నిర్మాణాత్మక వనరులు, మార్గదర్శకత్వం అందించడం ద్వారా వినూత్న ఆలోచనలను ఆచరణీయ వ్యాపార సంస్థలుగా మార్చడం, వారి అభివృద్ధిని ప్రోత్సహించడం ఈ కార్యక్రమ లక్ష్యంగా ఆయన వివరించారు. ఈ ఆరు రోజుల సమ్మర్ స్టార్టప్ స్కూల్ 'ఇంక్యుబేటర్ ఫీల్డ్ విజిట్', సంగారెడ్డి జిల్లా, కందిలోని 'అక్షయపాత్ర'తో పాటు ఐఐటీ హైదరాబాద్ ల సందర్శనతో ముగిసింది. దీనిని వీడీసీ సీనియర్ వెంచర్ కోచ్, కార్యక్రమ నిర్వాహకులు వాసుదేవ్ వంగర, యామిని కృష్ణ రాపేటిలు పర్యవేక్షించారు.

బీజేపీ పాలనలో ముస్లింలకు అన్యాయం

- ఎంఐఎం పార్టీ అధినేత, ఎంపీ అసదుద్దీన్ ఓవైసీ

నవతెలంగాణ-సదాశివపేట



బీజేపీ పాలనలో ముస్లింలకు అన్యాయం జరుగుతున్నదని ఎంఐఎం అధినేత, పార్లమెంట్ సభ్యుడు అసదుద్దీన్ ఓవైసీ ఆరోపించారు. సదాశివపేట పట్టణంలోని స్థానిక మురుషత్ ఆవరణలో ఎంఐఎం పార్టీ పట్టణ అధ్యక్షుడు గౌస్ పాషా ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బహి రంగ సభకు ముఖ్యఅతిథిగా ఓవైసీ పాల్గొని మాట్లాడారు. దేశంలో మైనార్టీలపై బీజేపీ దాడులు చేస్తున్నదని ఆరోపించారు. బీజేపీకి దమ్ముంటే పాతబస్తీలో సర్జికల్ స్ట్రైక్ చేయాలన్నారు. సెంట్రల్ హెూమ్ మినిస్టర్ అమిత్ షా తెలంగాణలో కారు స్టీరింగ్ ఓవైసీ చేతిలో ఉన్నదని చేసిన ఆరోపణలను ఖండించారు. బీజేపీ 9 ఏళ్ల పాలనలో ప్రజలకు ఏం చేశారని, అనగారిన వర్గాల ప్రజలకు ఉద్యోగాలు ఎందుకు ఇవ్వడం లేదని ప్రశ్నించారు. కాంగ్రెస్, టీడీపీ, బీఆర్ఎస్ పార్టీలు మైనార్టీలను కేవలం ఓటు బ్యాంకు కోసమే వాడుకుంటున్నారన్నారు. టిఆర్ఎస్ స్టీరింగ్ మా చేతిలో ఉంటే హిందూ దేవాలయలకు సీఎం కేసీఆర్ వేల కోట్లు ఎలా ఖర్చు పెడతారని ప్రశ్నించారు. సంగారెడ్డి ఎమ్మెల్యే జగ్గారెడ్డి ఎక్కడా ఉన్నారని.. కేవలం ఎలక్షన్ల సమయంలోనే జగ్గారెడ్డికి ముస్లింలు కనిపిస్తారని దుయ్యబట్టారు. జగ్గారెడ్డికి ముస్లింలు ఓట్లు కావాలి కానీ ముస్లింలు అవసరం లేదన్నారు. సంగారెడ్డిలో 62,000 ఓట్లు ముస్లింలవి ఉన్నాయని గుర్తు చేశారు. రాబోయే ఎన్నికల్లో ముస్లింల సత్తాను చూపిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఐఎం పార్టీ పట్టణ అధ్యక్షుడు గౌస్ పాషా, ఎంఐఎం మున్సిపల్ కౌన్సిలర్ కుద్దిస్,జున్ను, కో ఆప్షన్ సభ్యుడు వాహీమ్, ఎంఐఎం ఎమ్మెల్యేలు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఓవైసీ వ్యాఖ్యలను ఖండించిన నెమలికొండ వేణుమాధవ్

నవతెలంగాణ-సదాశివపేట



సదాశివపేటలో పార్లమెంట్ సభ్యుడు ఓవైసీ చేసిన వ్యాఖ్యలను రాష్ట్ర బీజేపీ నేత నెమలికొండ వేణుమాధవ్ తీవ్రంగా ఖండించారు. ఎంఐఎం పార్టీకి దమ్ముంటే సంగారెడ్డి జిల్లాలో పోటీ చేయాలని.. ప్రజలు తగిన గుణపాఠం చెప్పడానికి సిద్ధంగా ఉన్నారన్నారు. సదాశివపేటలో కబ్జాలు చేసిన పరంపర ముస్లిందే అని.. తాను రుజువులతో సహా నిరూపిస్తానన్నారు. నరేంద్ర మోడీ నాయకత్వంలో బీజేపీ ఎగరవేస్తున్న కేతనాన్ని చూసి ఓర్వలేక స్టీరింగ్ తన చేతిలో ఉందంటూ ఎంఐఎం పార్టీ నాయకుడు అసదుద్దీన్ ఓవైసీ ఉత్తర ప్రగల్భాలు పలుకుతున్నాడన్నారు. ప్రజలు ఎంఐఎం పార్టీకి తగిన రీతిలో గుణపాఠం చెప్పడానికి సిద్ధంగా ఉన్నారన్నారు.

హజ్ యాత్రికులను సన్మానించిన వై.నరోత్తం



నవతెలంగాణ-జహీరాబాద్

ముస్లింల కుటుంబంలో జన్మించిన ప్రతీ ఒక్కరికి హజ్ యాత్ర ఎంతో ప్రాధాన్యత కూడుకున్నదని టీపీసీసీ నాయకులు వై నరకం అన్నారు. మంగళవారం రాత్రి జహీరాబాద్ పట్టణంలోని ముస్లిం యాక్షన్ కమిటీ అధ్యక్షులు మహ్మద్ యూసుఫ్ నివాసంలో హజ్ యాత్రికులకు ఏర్పాటు చేసిన విందు కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని యాత్రికులను పూలమాలలు శాలువలతో సన్మానించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.. ముస్లింల పవిత్రమైన దైవ స్థలం హజ్ అని అన్నారు. రాష్ట్ర ప్రజలు సుఖశాంతులతో ఉండాలని, సకాలంలో వర్షాలు కురిసి పాడి పంట సమృద్ధిగా రావాలని ఈ యాత్రకు వెళ్లిన వారు ప్రార్థనలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల కో ఆప్షన్ సభ్యులు మైనోద్దీన్, మహ్మద్ మోహిజోద్దీన్, వై.తరుణ్, మహ్మద్ షరీఫ్, శ్రీకాంత్,మహ్మద్ అయ్యుబ్, అబ్దుల్ సత్తార్, మహ్మద్ మక్బుల్, ఎజాజ్ పాషా, మహబూబ్ గోరి, మహ్మద్ అఫ్జల్,మహ్మద్ షాకిఫ్, నస్రుల్లా ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

డయల్ యువర్ ఆర్ఎం ద్వారా విజ్ఞప్తుల స్వీకరణ

నవతెలంగాణ-సంగారెడ్డి

ఉమ్మడి మెదక్ జిల్లా టీఎస్ ఆర్టీసీ ప్రాంతీయ కార్యాలయం సంగారెడ్డిలో బుధవారం డయల్ యువర్ ఆర్.ఎం కార్యక్రమం నిర్వహిచారు. ఈ కార్యక్రమంలో ప్రయాణికుల నుంచి 6 విజ్ఞప్తులు స్వీకరించారు. ముదిమాణిక్యం మీదుగా పోచారం వరకు బస్సు పునఃప్రారంభించాలని ముదిమాణిక్యం గ్రామస్తుడు యాదగిరి కోరాడు. అలాగే బస్వాపూర్ గ్రామ నివాసి విష్ణు, మాజీ సర్పంచ్ జోగిపేట్ నుంచి వయా పోతిరెడ్డిపల్లి మీదుగా బస్వాపూర్ నుండి పోచారం వరకు బస్సు నడపాలని విజ్ఞప్తి చేశారు. మల్లిఖార్జునపల్లికి బుధేర నుంచి వయా మునిపల్లి మీదుగా సంగారెడ్డి నుండి బస్సు నడపాలని మల్లిఖార్జునపల్లి గ్రామ నివాసి మనోహర్ కోరారు. సంగారెడ్డి నివాసి అనిల్ కుమార్ సంగారెడ్డి నుండి తాండూర్‌కి బస్సులను పెంచాలని ఆర్.ఎం దృష్టికి తీసుకువచ్చారు. రాయికోడ్ మండల్ మహ్మదాపూర్ గ్రామా నివాసి దుర్గయ్య పిపడ్‌పల్లికి వచ్చే బస్సులను మరో రెండు ట్రిప్పులను పెంచాలని కోరారు. ఎంఎన్ఆర్ కాలనీ నివాసి అరవింద్ మెదక్, నారాయణఖేడ్ వెళ్ళే బస్సులను వయా ఎంఎన్ఆర్ మీదుగా నడపాలని విజ్ఞప్తి చేశాడు. కాగా ఈ విజ్ఞప్తులను పరిశీలిస్తామని ఆర్ఎం తెలిపారు.

విగ్రహాల ప్రతిష్టాపన కోసం రూ.50 వేల విరాళం

నవతెలంగాణ-జిన్నారం

మండల పరిధిలోని పెద్దమ్మగూడెం గ్రామంలో నవగ్రహ, బొడ్రాయి, ఉరడమ్మ, గాలి పోచమ్మ, ప్రతిష్టాపన మహెూత్సవాలకు పటాన్చెరు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కాటా శ్రీనివాస్ గౌడ్ 50 వేల రూపాయలు విరాళంగా బుధవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల్ ప్రెసిడెంట్ వడ్డె క్రిష్ణ, సోలక్ పల్లి గ్రామపంచాయతీ సర్పంచ్ దాసరి శ్రీకాంత్ రెడ్డి, గొర్ల శ్రీనివాస్ యాదవ్, పెద్దమ్మగూడెం గ్రామస్తులు పాల్గొన్నారు.



పార్టీకి కార్యకర్తలే వెన్నుముక

నవతెలంగాణ-న్యాల్‌కల్



పార్టీకి కార్యకర్తలే వెన్నెముక లాంటి వారని.. వారికి ఎల్లవేళలా అండగా ఉంటానని జహీరాబాద్ ఎమ్మెల్యే మాణిక్‌రావు అన్నారు. మండలంలోని న్యామతాబాద్ శివారులో గల సన్‌రైజ్ ఫంక్షన్‌హాల్‌లో బీఆర్ఎస్ మండలాధ్యక్షులు రవీందర్ అధ్యక్షతన బుధవారం నిర్వహించిన 19 గ్రామాల రెండో విడత ఆత్మీయ సమ్మేళనంలో ఎమ్మెల్యే మాణిక్‌రావు, ఉమ్మడి మెదక్ జిల్లా డీసీఎంఎస్ చైర్మెన్ శివకుమార్, సీడీసీ చైర్మెన్ ఉమాకాంత్ పాటిల్ పాల్గొని మాట్లాడారు. పేదల సంక్షేమానికి బీఆర్ఎస్ ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలు చేపట్టిందన్నారు. దేశంలో ఏ రాష్ట్రంలోని పథకాలు తెలంగాణలో ఉన్నాయన్నారు. అరులైన వారందరికీ 9 రకాల పింఛన్లు, కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, సాగు కోసం 24 గంటల కరెంటు, రైతుకు రైతుబంధు, రైతుబీమా లాంటి పథకాలు దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నాయన్నారు. చిన్న గ్రామాలను పంచాయతీలుగా మార్చిన ఘనత కేసీఆర్‌కే దక్కిందన్నారు. కాబట్టి వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్‌కే ప్రజలు పట్టం కడుతారని ధీమా వ్యక్తం చేశారు. నవంబర్‌లో ఎన్నికలు జరిగే అవకాశం ఉన్నదని.. పార్టీ కోసం మరింత పటిష్టంగా పని చేయాల్సిన బాధ్యత కార్యకర్తలపై ఉన్నదన్నారు. ఆయా గ్రామాల నాయకులు, కార్యకర్తలు ఐక్యతతో సమిష్టిగా కృషి చేయాలన్నారు. అంతకుముందు గంగ్వార్ కూడలి నుంచి ఎమ్మెల్యేకు గజమాలతో టపాకాయలు కాలుస్తూ ఘన స్వాగతం పలికారు. నాయకులు, కార్యకర్తలతో కలిసి వాహనాలతో జై తెలంగాణ అంటూ ఆత్మీయ సమ్మేళన సభ సమావేశం వరకు ర్యాలీ చేపట్టారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల నాయకులు భాస్కర్, పాండురంగ రెడ్డి, హద్నూర్ రాజు కుమార్, ప్రవీణ్, గంగ్వార్ నిరంజన్ రెడ్డి, ముంగి షకీల్, మహిపాల్, తుక్కారెడ్డి, రాజేందర్‌రెడ్డి, పీటర్, వెంకట్ రెడ్డి, గౌస్, వినోద్, భూమా రెడ్డి, గ్రామాల నాయకులు కార్యకర్తలు, సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.



డీఆర్ఓ నగేష్‌ను సన్మానించిన ప్రకాశం చారి



నవతెలంగాణ-జిన్నారం

సంగారెడ్డి జిల్లా డిఆర్ఓగా పదోన్నతి పొందిన మెంచు నగేష్‌ను పులిగిల్ల ఫౌండేషన్ అధినేత, జిన్నారం మండలం గడ్డపోతారం గ్రామపంచాయతీ సర్పంచ్ పులిగిల్ల ప్రకాశం చారి మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి శాలువాతో సత్కరించారు. సంగారెడ్డి రెవెన్యూ డివిజనల్ అధికారిగా పనిచేసి మెంచు నగేష్ డిఆర్ఓ గా తిరిగి పదోన్నతి పొంది సంగారెడ్డి జిల్లాకే రావడం పట్ల ప్రకాశ్ చారి హర్షం వ్యక్తం చేశారు.గతంలో జిన్నారం మండలంలో రెవెన్యూ అధికారిగా పనిచేసిన సందర్భాలను గుర్తు చేశారు.

జూన్ 8 నుంచి10 వరకు ఫిష్‌ఫుడ్స్ ఫెస్టివల్

నవతెలంగాణ-సంగారెడ్డి



ప్రభుత్వ ఆదేశాల మేరకు తెలంగాణ రాష్ట్రంలో మొదటి సారిగి మొత్తం 33 జిల్లా కేంద్రాల్లో జూన్ 8 నుంచి 10 వరకు మూడ్రోజులపాటు ఫిష్‌ఫుడ్స్ ఫెస్టివల్ నిర్వహించను న్నారు. అందులో భాగంగా సంగారెడ్డి జిల్లా కేంద్రంలోని పాత డీఆర్డిఏ ఆఫీస్ బైపాస్ రోడ్డు ప్రాంగణంలో మూడ్రోజుల పాటు ఫిష్ ఫెస్టివల్ నిర్వహిస్తున్నట్టు మత్స్య శాఖ అధికారి తెలిపారు. ఈ ఫిష్ ఫుడ్ ఫెస్టివల్‌లో 10 నుంచి 15 రకాల చేపలు, రొయ్యలతో ప్రత్యేకంగా తయారు చేసిన వంటకాలు విక్రయిస్తారన్నారు. ఈ స్టాల్స్ ఏర్పాటుకు గాను ఎన్ఐటిహెచ్ఎం హైదరాబాద్‌లో శిక్షణ పొందిన మహి మహిళలు, మహిళా మత్స్యకారులు, మత్స్య పారిశ్రామిక సహకార సంఘాల వారు అర్హులని.. జూన్ 4లోగా మత్స్య శాఖ జిల్లా కార్యాలయం సంగారెడ్డిలో దరఖాస్తు చేసుకోవాలన్నారు. వివిధ రకాలైన చేపలు, రొయ్యల విని యోగం పెంచుటడమే గాక ప్రజలలో ఆ వంటకాల ప్రాము ఖ్యత కల్పించి.. ఆరోగ్యం పెంపొందించడమే ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశమన్నారు. ఈ అవకాశాన్ని అందరు సద్వినియో గం చేసుకోవాలన్నారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ద ఉత్సవాల్లో భాగంగా జూన్ 8న జిల్లాలో గల మత్స్య పారిశ్రామిక సహకార సంఘం సభ్యులు మహిళలు వలలు, బతుకమ్మలతో వారివారి గ్రామాల్లో చెరువుల వద్దకు వెళ్ళి అందరు కలిసి 'చెరువుల పండుగను' ఘనంగా నిర్వహించాలన్నారు.

10 ఏండ్లుగా ఎల్‌టీసీ ఇస్తలేరు

నవతెలంగాణ-జోగిపేట



రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు 10 ఏండ్లుగా ఎల్‌టీసీ ఇవ్వడం లేదని తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యాయ కూటమి రాష్ట్ర కన్వీనర్ డి. గంగాధర్ ఆరోపించారు. బుధవారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ.. 2012లో కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్యోగులకు ఎల్‌టిసి ఇచ్చిందన్నారు. అప్పటినుంచి ఇప్పటివరకు తెలంగాణ ప్రభుత్వం ఆ ఊసేత్తడం లేదన్నారు. 2018 పీఆర్సీ ఇవ్వాలని పోరాటం చేస్తే 2020లో ఇచ్చారన్నారు. 4 ఏండ్లకొకసారి ఎల్‌టీసీ ఇవ్వాల్సి ఉండగా ఇప్పటి వరకు ఇవ్వకుండా కాలయాపన చేస్తున్నారన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడితే ఉద్యోగస్తులకు అన్ని వసతులు కల్పిస్తానని మాట ఇచ్చి మోసం చేస్తున్నారన్నారు. ఉద్యోగస్తులకు ఈహెచ్ఎస్ సబ్‌స్క్రిప్షన్ తీసుకోకుండా కార్పొరేట్ వైద్యం గాలికి వదిలేసాశారన్నారు. రీయంబర్సుమెంట్ మాత్రమే కల్పిస్తున్నారన్నారు. ప్రభుత్వ వెల్నెస్ సెంటర్లో అన్ని రకాల స్పెషలిస్టులు లేక అక్కడికీ వైద్యం కొరకు వెళ్లే ఉద్యోగస్తులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. మందులు కూడా సరిగా ఇవ్వడం లేదన్నారు. సీఎం కేసీఆర్, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి హరీష్ రావులు ఉద్యోగుల వైద్య వసతులపై దృష్టి పెట్టాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఆందోళనలు చేపడతామని ఆయన హెచ్చరించారు.

ప్రణాళికాబద్ధంగా ఆవిర్భావ సంబురాలు

నవతెలంగాణ-గుమ్మడిదల



మండలంలోని 13 గ్రామ పంచాయతీల్లో ప్రణాళికబద్ధంగా తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ సంబరాలు నిర్వహించాలని ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ఆదేశించడంతో.. బుధవారం గుమ్మడిదల ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ సద్ది ప్రవీణ విజయభాస్కర్ రెడ్డి అధ్యక్షతన పంచాయతీ కార్యదర్శుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి కేసీఆర్ ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకున్న తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ ఉత్సవాలను గుమ్మడిదల మండలంలోని 13 పంచాయతీల్లో జూన్ 2 నుండి 22 రోజులపాటు ఘనంగా నిర్వహించాలన్నారు. ఈ ఉత్సవాల్లో రాష్ట్ర ప్రభుత్వం చేసిన అభివృద్ధి పనుల గురించి ప్రజలకు అవగాహన కలిగే విధంగా చూడాలన్నారు. ప్రభుత్వ కార్యాలయాలను విద్యుత్ దీపాలతో అలంకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో చంద్రశేఖర్, తాహసిల్దార్ సుజాత, మండల వ్యవసాయ అధికారి డి.శ్రీనివాసరావు, పంచాయతీ కార్యదర్శులు మండలాభివృద్ధి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలి



నవతెలంగాణ-పుల్కల్

పుల్కల్ ఉమ్మడి మండల పరిధిలోని కొనుగోలు కేంద్రాల్లో ధాన్య కొనుగోళ్లను వేగవంతం చేయాలని.. తూకం వేసిన వెంటనే రైతుల ఖాతాల్లో డబ్బులు వేయాలని చౌటకూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నత్తి దశరథ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండల పరిధిలోని బద్రిగూడెం గ్రామంలో గల కొనుగోలు కేంద్రాలను బుధవారం ఆయన తనిఖీ చేశారు. అక్కడ నెలకొన్న సమస్యలు గురించి రైతులను అడిగి తెల్సుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన ధాన్యాన్ని తూకం వేయడంలో నిర్వాహకులు ఎందుకు నిర్లక్ష్యం చేస్తున్నారని మండిపడ్డారు. గత 20 రోజుల నుంచి రైతులు కొనుగోలు కేంద్రాల వద్ద పడిగాపులు కాస్తుంటే.. స్థానిక ఎమ్మెల్యే ఏ మాత్రం పట్టించుకోకపోవడం దుర్మార్గమన్నారు. భారీ వర్ష సూచన ఉన్నందున వరి కొనుగోళ్లను వేగవంతం చేసి వెంటనే లారీలలో మిల్లులకు తరలించాలన్నారు. రైతులకు సకాలంలో వారి ఖాతాలో డబ్బులు వేయాలన్నారు. లేనియెడల తమ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో 161 జాతీయ రహదారిపై రైతులను ఏకం చేసి దిగ్బంధం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో చౌటకూర్ మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు కలాలి రామాగౌడ్, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు కోడూరు రామస్వామి, నాయకులు రమేష్, మహేందర్ రెడ్డి, ఆంజనేయులు, రఘు, కృష్ణ, శివయ్య తదితరులు పాల్గొన్నారు.


శుభకార్యాల్లో పాల్గొన్న నవీన్ కుమార్

నవతెలంగాణ-జహీరాబాద్

జహీరాబాద్ నియోజకవర్గంలోని వివిధ కళ్యాణ మండపాల్లో బుధవారం జరిగిన శుభకార్యాలకు బీఆర్ఎస్ నియోజకవర్గ యువ నాయకుడు అనంత నవీన్ కుమార్ హాజరై వధూవరులను ఆశీర్వదించి వారి కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు ప్రమోద్ కుమార్, ముక్తార్, చరణ్, ఇమ్రాన్, యోహాన్, రవికుమార్ పాల్గొన్నారు.



నవతెలంగాణ 3
మెదక్
గురువారం 01 జూన్ 2023



బస్ పాస్‌లను సద్వినియోగం చేసుకోవాలి



నారాయణఖేడ్ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి

నవతెలంగాణ-పెద్దశంకరంపేట్ : దివ్యాంగులు తమ బస్‌పాసులను సద్వినియోగం చేసుకోవాలని నారాయణఖేడ్ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి అన్నారు. పెద్ద శంకరంపేటలోని బస్టాండ్‌లో బుధవారం నిర్వహించిన దివ్యాంగుల సదరం క్యాంప్‌లో పాల్గొని అర్హులైన వారికి ఎమ్మెల్యే బస్ పాసులను పంపిణీ చేశారు. తెలంగాణ ఆర్టీసీ అందిస్తున్న ఈ సేవలను వికలాంగులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం దివ్యాంగుల కోసం ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిందన్నారు. ప్రతి ఒక్కరు వాటిని సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా ఎదగాలన్నారు. ఈ సదరం శిబిరంలో దాదాపు 30 మందికి పాసులను అందజేసినట్లు ఆర్టిసి సిబ్బంది తెలిపారు. ఈ కార్యక్రమంలో పేట ఎంపీపీ జంగం శ్రీనివాస్ మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మురళి పంతులు, రైతుబంధు మండల అధ్యక్షుడు సురేష్ గౌడ్, నారాయణఖేడ్ ఆర్టీసీ డిఎం మల్లేశయ్య, సూపర్వైజర్, విఆర్వో పాండు, నారాయణఖేడ్ డివిజన్ నాయకులు పరమేష్. బాసిత్. ఆర్టీసీ సిబ్బంది చంద్రశేఖర్ నరసింహులు. సాయిలు తదితరులు పాల్గొన్నారు.

ఈ పంచాయతీ ఆపరేటర్ల ఇష్టారాజ్యం



2 నుంచి 3 నెలల వరకు బర్త్ సర్టిఫికెట్, డెత్ సర్టిఫికెట్ అప్రూవల్ చేయరు

నవతెలంగాణ-చిలిపిచేడ్ : మండల పరిధిలో 19 పంచాయతీలు ఉన్నాయి. ఈ పంచాయతీ ఆపరేటర్లు, కార్యదర్శులు ఇష్టానుసారంగా పనిచేస్తున్నారని, కంప్యూటర్లు పనిచేయడం లేదనే సాకుతో తమ చుట్టూ అధికారులు తిప్పించుకుంటున్నారని మండల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఏ గ్రామంలోనైనా ఒక వ్యక్తి జన్మించినా, మరణించినా సర్టిఫికెట్లు మాత్రం ఆలస్యంగానే అమలులోకి వస్తున్నాయని మండల ప్రజలు మండిపడుతున్నారు. పంచాయతీ కార్యదర్శులు, ఈ పంచాయతీ ఆపరేటర్లు ఇష్టానుసారంగా కాలాన్ని వెళ్లదీస్తూ బాధితులను వారి చుట్టూ తిప్పుకుంటున్నారని మండల ప్రజలు వాపోతున్నారు. మీ సేవలో డెత్ సర్టిఫికెట్ కానీ, బర్త్ సర్టిఫికెట్ కానీ అప్లై చేస్తే వెంటనే రెండు మూడు రోజులలో అప్రూవల్ ఇవ్వాలి. కానీ చిలిపిచేడు మండలంలో మాత్రం ఏ పని కాకుండా రెండు మూడు నెలలు గడిస్తే తప్ప పని కాదని వెంటనే చేయవలసిన పనిని చేయకుండా తమ చుట్టూ అధికారులు తిప్పుకుంటూ పనిచేస్తున్నారని మండల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా పై అధికారులు స్పందించి సామాన్య ప్రజలకు పనులు చేయాలని కోరుతున్నారు.

అటెండర్ పదవీ విరమణ



నవతెలంగాణ-నిజాంపేట

నిజాంపేట మండల ప్రజా పరిషత్తు కార్యాలయంలో అటెండర్‌గా దాదాపు నాలుగు సంవత్సరాల నుంచి తన విధులను నిర్వహిస్తున్న అటెండర్ బాల మల్లయ్య బుధవారం పదవీ విరమణ చేశారు. మండల ప్రజా పరిషత్తు కార్యాలయంలో అభినందన సభ ఏర్పాటు చేశారు. బాల మల్లయ్య దంపతులను పూలమాలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి ఎంపీపీ దేశెట్టి సిద్ధ రాములు ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. బాల మల్లయ్య ఓపికతో అన్ని పనులు చేసేవారన్నారు. ఆయన రిటైర్మెంట్ కావడం అందరికీ బాధాకరమైన విషయమన్నారు. ఈ కార్యక్రమంలో మండల బీఆర్ఎస్ అధ్యక్షులు సుధాకర్ రెడ్డి, నిజాంపేట ఎంపీటీసీ లహరి, పిఎసిఎస్ మాజీ చైర్మన్ కృష్ణారెడ్డి, రైతు సమన్వయ సమితి కన్వీనర్ సంపత్ కుమార్, నగరం సర్పంచ్ గేమ్సింగ్ చల్ మెడ ఎంపీటీసీ నంద్యాల బాల్‌రెడ్డి, వెటర్నరీ డాక్టర్ సుధాకర్ దేశ్పాండే, బీఆర్ఎస్ నాయకులు రవి, నందిగామ కార్యదర్శి హరీఫ్ హుస్సేన్ , ప్రశాంత్ గౌడ్, నరసింహులు, కవిత, మమత, నరసింహారెడ్డి, టెక్నికల్ అసిస్టెంట్లు శశిరేఖ, మండల పరిషత్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

కంటి వెలుగు దేశానికే ఆదర్శం

ఎంపీటీసీ నవనీత శ్రీనివాస్



నవతెలంగాణ-వెల్దుర్తి

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కంటి వెలుగు పథకం దేశానికే ఆదర్శమని మాసాయిపేట మండల స్టేషన్ మాసాయిపేట ఎంపీటీసీ నవనిత శ్రీనివాస్ అన్నారు. బుధవారం మాసాయిపేట మండలం స్టేషన్ మాసాయిపేట గ్రామంలో స్థానిక సర్పంచి బొల్లి నర్సింహులు డాక్టర్ మౌనిక ఆధ్వర్యంలో కంటి వెలుగు శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీటీసీ నవనీత శ్రీనివాస్ మాట్లాడారు. కళ్ళు మస్కబారిన దూరపు చూపు దగ్గరచూపు కోల్పోయిన వారికి ఉచితంగా కండ్ల అద్దాలను పంపిణీ చేశారు. కండ్ల ఆపరేషన్ అవసరమైన వారిని హైదరాబాదులోని ప్రభుత్వ ఆసుపత్రికి రేఫర్ చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు వైద్య సిబ్బంది పాల్గొన్నారు

అండర్ డ్రైనేజీ పనులు ప్రారంభం

సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు మంచి కట్ల శ్రీనివాస్



నవతెలంగాణ-చేగుంట

చేగుంట పట్టణ అభివృద్ధికి ప్రత్యేక కృషి చేస్తానని, ఇప్పటికే చాలా అభివృద్ధి పనులు చేశామని సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు శ్రీనివాస్ పేర్కొన్నారు. చేగుంట పట్టణ కేంద్రం ఏడవ వార్డులో బుధవారం రూ,8 లక్షల నుంచి పది లక్షల గ్రామపంచాయతీ నిధులతో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, సీసీ రోడ్ల నిర్మాణం పనులను పాలకవర్గంతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 14వ వార్డులో సీసీ రోడ్లు, అండర్ గ్రౌండ్ డ్రైనేజ్, త్రాగునీరు, విద్యుత్ వంటి పలు సమస్యలను గ్రామపంచాయతీ పాలకవర్గం, ప్రజల సహకారంతో సుమారు రూ,6 నుంచి ఏడు కోట్ల రూపాయల గ్రామపంచాయతీ నిధులతో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామన్నారు. ఏ వార్డులోనైనా సమస్యలు ఉంటే తెలియజేయాలని, త్వరలోనే ఆ పనులు పూర్తి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ సురేఖ ఎల్లేష్, వార్డు సభ్యులు కుమార్, పూల బోయిన వెంకటి, మైనార్టీ నాయకులు అలీ , షకీల్, తదితరులు పాల్గొన్నారు.

నూతన వధువుకు పుస్తె మట్టెలు అందజేత



నవతెలంగాణ-నిజాంపేట

మైనంపల్లి సోషల్ సర్వీస్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో నస్కల్ గ్రామంలో బుధవారం గ్రామానికి చెందిన నిరుపేద కుటుంబమైన సాకలి యాదగిరి కుమార్తె నందిని వివాహనికి పుస్తె మట్టెలు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మైనంపల్లి సోషల్ సర్వీస్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో ఇంకా మరెన్నో సేవలు అందించడానికి మైనంపల్లి రోహిత్ రావు స్వచ్ఛంద సంస్థను నడుపుతున్నారన్నారు. నిరుపేదలకు అండగా ఉండాలని ఉద్దేశంతోనే ఈ సంస్థను నెలకొల్పారన్నారు. ముమ్మందు మండలంలో అయా గ్రామాలలో ఇలాంటి సేవలు చేయడానికి ఎల్లవేళల ముందుంటారన్నారు ఈ కార్యక్రమంలో అజయ్ గుమ్ముల, మన్నే భాను ప్రసాద్, కొమ్మాట దేవరాజ్, భాగాల దేవరాజ్ యాదవ్, తాడెం శ్రీకాంత్, మన్య స్వామి, తదితరులు పాల్గొన్నారు

పబ్లిక్ పార్క్,స్టేడియం ఏర్పాటు చేయాలి



నవతెలంగాణ-చేగుంట

చేగుంట పట్టణ కేంద్రంలో పబ్లిక్ పార్క్, ఇండోర్ బ్యాట్మెంటన్ స్టేడియం ఏర్పాటు చేయాలని యువత బుధవారం గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద స్థానిక సర్పంచ్ మంచి కట్ల శ్రీనివాస్‌కు వినతి పత్రాన్ని అందజేశారు. చేగుంట నుంచి మక్క రాజుపేట రోడ్‌లో గల సింగరావు కుంటలో పబ్లిక్ పార్క్ ఏర్పాటు చేయాలని, అలాగే ఇండోర్ బ్యాడ్మింటన్ స్టేడియం నిర్మించాలని కోరారు. ఈ రెండిటిని పూర్తిచేయాలని సర్పంచ్ మంచి కట్ల శ్రీనివాస్‌ను కోరారు. యువత కోరిక మేరకు మెదక్ పార్లమెంటు సభ్యులు కొత్త ప్రభాకర్ రెడ్డి, ఆర్థిక శాఖ మంత్రి హరీష్ రావుల దృష్టికి తీసుకువెళ్లి త్వరలోనే ఈ పనులను పూర్తి చేయిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు, మైనార్టీ నాయకులు షకీల్, ఆలీ, తదితరులు పాల్గొన్నారు.

అప్పుల బాధతో వ్యక్తి ఆత్మహత్య

నవతెలంగాణ -పాపన్నపేట : అప్పుల బాధలు, ఆర్థిక ఇబ్బందులతో తాళలేక ఓ వ్యక్తి పురుగు మందు తాగి చికిత్స పొందుతూ మృతి చెందిన సంఘటన మండలంలోని డాక్యా తండాలో బుధవారం చోటు చేసుకుంది. ఎస్ఐ విజయకుమార్ కథనం ప్రకారం. డాక్య తండాకు చెందిన మునోత్ లక్ష్మణ్ (27) వ్యవసాయం చేసుకుంటూ కుటుంబాన్ని పోషిస్తున్నాడు. తన చెల్లెళ్ళు, అతని వివాహల నిమిత్తం అప్పులు అయ్యాయి. దీంతో అప్పులు తీర్చలేక, ఆర్థిక ఇబ్బందులతో తరచూ ఇంట్లో బాధ పడుతుండేవాడు. ఈ క్రమంలో మే 26న ఇంటి నుంచి బయటకు వెళ్లాడు. తండా శివారులోని అటవీ ప్రాంతంలో గుర్తు తెలియని పురుగు మందు సేవించి అక్కడే పడి ఉన్నాడు. దీంతో అటుగా వెళ్లిన స్థానికులు గమనించి కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. వారు అక్కడికి చేరుకుని చికిత్స నిమిత్తం మెదక్ ఏరియా ఆస్పత్రికి తరలించి మెరుగైన చికిత్స నిమిత్తం అక్కడే ఓ ప్రైవేటు ఆస్పత్రికి తరలించారు. చికిత్స పొందుతూ బుధవారం ఉదయం లక్ష్మణ్ మృతి చెందాడు. మృతుడి భార్య మంజుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

నేటి నుంచి ఎస్ఎఫ్ఐ రాష్ట్ర స్థాయి విద్యా వైజ్ఞానిక శిక్షణ తరగతులు

ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు తాటికొండ రవి



నవ తెలంగాణ-మెదక్ టౌన్

భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) రాష్ట్రస్థాయి విద్యావిజ్ఞానిక శిక్షణ తరగతులు జూన్ 1 నుంచి 5 వరకు మెదక్ జిల్లా కేంద్రంలో నిర్వహించనున్నామని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు తాడికొండ రవి తెలిపారు. ఈ శిక్షణ తరగతులకు దాదాపు 400 మంది నాయకులు, కార్యకర్తలు హాజరవుతారన్నారు. శాస్త్రీయ విద్యా విధానం కోసం నాటి నుంచి నేటి వరకు విద్యారంగ సమస్యపై సమరశీల ఉద్యమాలు నిర్వహిస్తున్న సంఘం ఎస్ఎఫ్ఐ అన్నారు. విద్యా వ్యాపారీకరణ, ప్రైవేటీకరణ, కార్పొరేటీకరణకు వ్యతిరేకంగా పోరాడుతుందని తెలిపారు. దేశ రక్షణ చిన్నతర శక్తులకు వ్యతిరేకంగా నిరంతరం కృషి చేస్తుందన్నారు. విద్యారంగంలో కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న విద్యా వ్యతిరేక విధానాలపై దేశవ్యాప్తంగా గలమెత్తి విద్యార్థులను చైతన్య పరుస్తూ ఉద్యమిస్తుందని తెలిపారు. దేశంలో బీజేపీ అధికారంలోకి వచ్చిన తర్వాత విద్యారంగాన్ని పూర్తిగా విద్యను కాషాయికరణ చేసే దిశగా అడుగులు వేస్తూ వస్తుందన్నారు. విద్యారంగంలో మార్పులు రావాలని దేశంలో అనేక మంది కోరుకుంటున్నారన్నారు. కానీ బీజేపీ నూతన విద్యా విధానం పేరుతో విద్యను కార్పొరేట్ శక్తులకు అప్పజెప్పడం కోసం ఈ విద్యారంగాన్ని సమూలంగా మార్చే ప్రయత్నం చేస్తుందని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో విద్యార్థులు అనేక సమస్యలతో సతమతమవుతున్నా ప్రభుత్వం మాత్రం పట్టించుకోవడం లేదన్నారు. గత మూడు సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయకుండా విద్యార్థులను ఉన్నత చదువులకు వెళ్లకుండా అడ్డుకుంటుందని తెలిపారు. ప్రభుత్వ విద్యా సంస్థలను బలోపేతం చేస్తామని చెబుతూ, ప్రైవేట్ కార్పొరేట్ విద్యా సంస్థలకు ఇష్టానుసారంగా అనుమతులు ఇస్తుందని పేర్కొన్నారు. ప్రభుత్వ నిర్ణయాల వల్ల విద్యార్థులు బలవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ విద్యను ప్రైవేటీకరణ చేసే దిశగా పాలకులు వ్యవహరిస్తున్నారని, ఇప్పటికే దేశంలో, రాష్ట్రంలో ప్రభుత్వం తీసుకొస్తున్న విధానాలకు వ్యతిరేకంగా ఎస్ఎఫ్ఐ పోరాటాలు నిర్వహిస్తుందని తెలిపారు. ఈ క్రమంలో మెదక్ జిల్లాలో రాష్ట్ర నాయకత్వానికి రాష్ట్రస్థాయి విద్యా వైజ్ఞానిక శిక్షణ తరగతులను నిర్వహించాలని రాష్ట్ర కమిటీ నిర్ణయించిందన్నారు. ఈ తరగతులలో విద్యార్థులు పాల్గొని జయప్రదం చేయాలని తాటికొండ రవి కోరారు.

సైబర్ నేరాల పట్ల ప్రతి ఒక్కరూ జాగ్రత్తగా ఉండాలి

అల్లాదుర్గం సిఐ జార్జ్



నవతెలంగాణ-పెద్ద శంకరంపేట్

సైబర్ నేరాల పట్ల ప్రతి ఒక్కరు జాగ్రత్తగా ఉండాలని అల్లాదుర్గం సిఐ జార్జ్ అన్నారు. బుధవారం మెదక్ జిల్లా ఎస్పీ రోహిణి ప్రియదర్శిని ఆదేశాల మేరకు పెద్ద శంకరంపేట మండల పరిధిలోని రామోజీపల్లి గ్రామంలో ప్రజలకు కమ్యూనిటీ కనెక్టివిటీ ప్రోగ్రాం కింద అవగాహన కల్పించారు. సైబర్ నేరాలు, ఆన్లైన్ మోసాలపై షీ టీం, డయల్ 100 సేవలు, రహదారుల ప్రమాదాలు, బాల్య వివాహాలపై తదితర అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. మద్యం డ్రగ్స్ మాదకద్రవ్యాలకు అలవాటు పడితే జీవితంలో జరిగే దుష్పరిణామాలను ప్రజలకు వివరించారు. గ్రామాలలో తప్పనిసరిగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని, ఒక సీసీ కెమెరా 100 పోలీసులతో సమానమన్నారు. గ్రామంలోకి ఎవరైనా కొత్త వ్యక్తులు వచ్చినట్లయితే సీసీ కెమెరాలు ద్వారా తొందరగా కనిపెట్టవచ్చున్నారు. వాహనాలు నడిపేవారు తప్పనిసరిగా ధ్రువపత్రాలను ఉంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పెద్ద శంకరంపేట్, రేగోడు, అల్లాదుర్గ్. టేక్మాల్ మండలాల ఎస్సైలు బాలరాజ్, సత్యనారాయణ, ప్రవీణ్ రెడ్డి, అయా పోలీస్ స్టేషన్ల పోలీస్ సిబ్బంది. నాయకులు అశోక్ తదితరులు పాల్గొన్నారు.

ఒంటెద్దు పోకడలు ఇక కాంగ్రెస్‌లో చెల్లవు



నవతెలంగాణ-నార్సింగి

మెదక్ జిల్లా కాంగ్రెస్‌లో ఇక మీదట సమిష్టి నిర్ణయాలు మాత్రమే ఉంటాయని నార్సింగి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు జంగర్ల గోవర్ధన్ ప్రకటించారు. బుధవారం ఆయన నార్సింగి మండల కేంద్రంలో విలేఖరులతో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేసేందుకు సంస్థాగత నిర్మాణాలు చేపడతామని వెల్లడించారు. ఒంటెద్దు పోకడల నేతల శకం కాంగ్రెస్‌లో ముగిసిందని, ఇకముందు సమిష్టి నిర్ణయాలతో ముందుకు కదులుదామని కోరారు. త్వరలో జిల్లాలోని అన్ని మండలాలకు కమిటీలు వేస్తారని, పిసిసి ఆమోదంతో ఎన్నికైన కమిటీలు మాత్రమే చెల్లుబాటవుతాయన్నారు. మెదక్ కాంగ్రెస్‌లో నేతల ఐక్యత హర్షణీయమన్నారు. మెదక్ అసెంబ్లీ నియోజకవర్గంలో మాజీ ఎమ్మెల్యే పట్లోళ్ల శశిధర్ రెడ్డి చేరికను స్వాగతించిన గోవర్ధన్ పీసీసీ ప్రతినిధులు చౌదరి సుప్రభాత రావు, మ్యాడమ్ బాలకృష్ణ, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు హఫీజ్, రమేష్ రెడ్డి దౌత్యాన్ని ఈ సందర్భంగా ఆయన ప్రశంసించారు. మెదక్ అసెంబ్లీ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీకి ఇక తిరుగులేని శక్తిగా ఎదగబోతుందని ఆయన జోస్యం చెప్పారు. పార్టీ నిర్ణయాన్ని కాదని అధిష్టానం వైఖరిని తప్పు బట్టే నేతలు తప్పుకోవాలని హెచ్చరించారు. మెదక్ జిల్లాలో సొంత ఎజెండాతో మండల కమిటీ అధ్యక్షులను మార్చే ముందు ఎవరిని సంప్రదించారని ఆయన ప్రశ్నించారు. అధిష్టానం నిర్ణయాన్ని స్వాగతించాలని హితవు పలికారు. ఈ సమావేశంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గోవర్ధన్‌తో పాటు పార్టీ సీనియర్ నాయకుడు గొండా స్వామి తదితరులు పాల్గొన్నారు.

ధూమపానం ఆరోగ్యానికి హానికరం

మండల వైద్యాధికారి వికాస్

నవతెలంగాణ-పెద్దశంకరంపేట్ : ధూమపానం ఆరోగ్యానికి హానికరమని పెద్ద శంకరంపేట మండల వైద్యాధికారి వికాస్ అన్నారు. బుధవారం పెద్ద శంకరంపేటలోని పిహెచ్సిలో ప్రపంచ పొగాకు నివారణ దినోత్సవం సందర్భంగా పలువురికి అవగాహన కల్పించారు. ధూమపానం వల్ల ఆరోగ్యం దెబ్బతింటుందని పొగాకుకు దూరంగా ఉండాలని ఆయన సూచనలు సలహాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పిహెచ్సి సిబ్బంది వెంకటేశం కవులు శ్రీదేవి, కమల, అంగన్వాడి కార్యకర్తలు ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ దశాబ్ది ఉత్సవాలను విజయవంతం చేయాలి



మండల ప్రత్యేక అధికారి బాబు నాయక్.

నవతెలంగాణ-రాయపోల్

తెలంగాణ రాష్ట్రం ఏర్పడి పది సంవత్సరాలు అవుతున్న సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం దశాబ్ది ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలని మండల ప్రత్యేక అధికారి బాబు నాయక్ కోరారు. బుధవారం రాయపోల్ మండల కేంద్రం ఎంపీడీవో కార్యాలయంలో తెలంగాణ దశాబ్ది ఉత్సవాలు విజయవంతం చేయాలని అధికారులు, ప్రజాప్రతినిధులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ దశాబ్ది ఉత్సవాలను జూన్ రెండవ తేదీ నుంచి 22వ తేదీ వరకు 20 ఘనంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. 20 రోజులపాటు ప్రత్యేక కార్యక్రమాలను ప్రజాప్రతినిధులు అధికారులు సమన్వయంతో నిర్వహించి ప్రజలను భాగస్వామ్యం చేయాలన్నారు. దశాబ్ది ఉత్సవాలను విజయవంతం చేయడానికి అధికారులు ప్రజాప్రతినిధులు అందరూ సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల ఎంపీఓ లక్ష్మీనారాయణ, అధికారులు, ప్రజాప్రతినిధులు పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

దుర్గమ్మ దేవాలయంకు రూ.50 వేల విరాళం



నవతెలంగాణ జగదేవపూర్

జగదేవపూర్ మండలంలోని ధర్మారం గ్రామంలో నూతనంగా నిర్మాణం చేపట్టిన దుర్గామాత ఆలయానికి ఉమ్మడి మెదక్ జిల్లా డిసిసిబి డైరెక్టర్ బట్టు అంజిరెడ్డి తన సొంతంగా రూ.50 వేలను ఆత్మ కమిటీ చైర్మన్ గుండా రంగారెడ్డితో కలిసి స్థానిక సర్పంచ్ పిట్టల రాజు ముదిరాజ్‌కు విరాళంగా అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ సర్పంచ్, గ్రామ ప్రజల కోరిక మేరకు సర్పంచ్ రాజు అడిగిన వెంటనే గుడి నిర్మాణానికి రూ.50 వేలు అందించారన్నారు. గుడి నిర్మాణం కోసం ప్రజలు స్వచ్ఛందంగా విరాళాలను అందించాలని కోరారు, శ్రీ దుర్గమ్మ తల్లి ఆశీస్సులు అందరి పై ఉండాలని అన్నారు. రాష్ట్రం ఏర్పడిన తర్వాత మన సీఎం కేసీఆర్ దేవాలయాలకు పునర్నిర్మాణం వచ్చిందన్నారు.. ఈ కార్యక్రమంలో నాచారం దేవాలయం మాజీ చైర్మన్ కొట్టాల యాదగిరి,ముదిరాజ్ సంఘం మండలాధ్యక్షుడు రాగుల రాజు,పలుగుగడ్డ సర్పంచ్ రాజేశ్వరి రవి, నాయకులు చందు, ఆంజనేయులు, రతన్, రాజు తదితరులు ఉన్నారు.

భవన ప్రారంబానికి తరలిన బ్రాహ్మణులు



నవతెలంగాణ-పెద్ద శంకరంపేట

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్మించిన బ్రాహ్మణ భవన ప్రారంభోత్సవానికి పెద్దశంకరంపేట బ్రాహ్మణులు బుధవారం హైదరాబాద్‌కు తరలి వెళ్లారు. హైదరాబాదులోని భోపానపల్లిలో బ్రాహ్మణ భవనాన్ని రూ.12 కోట్లతో ప్రభుత్వం నిర్మించిన ఈ భవన ప్రారంభానికి రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ హాజరవుతున్నారు. నారాయణఖేడ్ నియోజకవర్గం నుంచి నియోజకవర్గ బ్రాహ్మణ సమాజ అధ్యక్షులు కిషన్‌రావు దేశ్‌పాండే, గౌరవాధ్యక్షులు కృష్ణ శర్మ , పెద్ద శంకరంపేట మండల బ్రాహ్మణ సమాజం అధ్యక్షులు రామచంద్ర చారి, ప్రధాన కార్యదర్శి రామచంద్ర రావు నారాయణఖేడ్ బ్రాహ్మణ సమాజం అధ్యక్షులు రాఘవేంద్రరావు కిషన్, కల్హేర్ మండల అధ్యక్షులు అరవింద్, నారాయణఖేడ్ నియోజకవర్గం ఉపాధ్యక్షులు నారాయణరావు పటేల్, ప్రధాన కార్యదర్శి రాజేశ్వరరావు, సతీష్ ప్రభాకర్ రావు, రామన్న, సంగన్న, సుధాకర్ రావు తదితరులు తరలి వెళ్లారు.

ముదిరాజ్ సభను విజయవంతం చేయాలి

ముదిరాజ్ సంఘం రాష్ట్ర యూత్ కన్వీనర్ జగన్



నవతెలంగాణ-పెద్ద శంకరంపేట్ : మెదక్‌లో ఈ నెల 5వ తేదీన నిర్వహించనున్న ముదిరాజ్ భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని ముదిరాజ్ సంఘం రాష్ట్ర యూత్ ప్రధాన కార్యదర్శి జగన్ అన్నారు. బుధవారం పెద్ద శంకరంపేటలో ముదిరాజ్ సంఘం అధ్యక్షులు పల్లెబోయిన పున్నయ్య ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. జిల్లా కేంద్రమైన మెదక్‌లో ఒక ఎకరా 20 గుంటల్లో నిర్మించే నూతన ముదిరాజ్ సంఘ భవన నిర్మాణానికి రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ ఆర్థిక మంత్రి తన్నీరు హరీష్ రావు, శాసనమండలి డిప్యూటీ చైర్మన్ ముదిరాజ్ సంఘం రాష్ట్ర అధ్యక్షులు బండ ప్రకాష్. ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి, ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డిలు హాజరై భూమి పూజ కార్యక్రమం నిర్వహించనున్నారని తెలిపారు. ఈ భవన నిర్మాణం కోసం ప్రభుత్వం ఇప్పటికే రూ.50 లక్షలు మంజూరు చేసిందన్నారు. ఈ కార్యక్రమానికి ముదిరాజ్‌లు అధిక సంఖ్యలో తరలివచ్చి జయప్రదం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ మెదక్ జిల్లా ప్రధాన కార్యదర్శి బండి గోపాలకృష్ణ. పేట ముదిరాజ్ సంఘం అధ్యక్షులు పల్లె బోయిన పున్నయ్య గౌరవ అధ్యక్షులు శంకరయ్య. సర్పంచులు లక్ష్మీ నర్సింలు కవిత రమేష్. నరేష్. ముదిరాజ్ సంఘం నాయకులు పాల్గొన్నారు..

ప్రతి ఇంటా సంక్షేమ పథకాలు



ఫైల్ ఫోటో

నవ తెలంగాణ-కౌడిపల్లి

తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డ తర్వాత ప్రతి ఇంటికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతున్నాయి. కౌడిపల్లి మండలంలో 29 గ్రామ పంచాయతీలకు 50 వేల జనాభా పైగా ఉంది. ప్రభుత్వ ఏర్పడ్డ తర్వాత 2016-17లో కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాన్ని ప్రారంభించి ఎస్సీ ఎస్టీలకు మాత్రమే వర్తింపజేసింది. ప్రస్తుతం ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలకు పథకాన్ని అందిస్తుంది. గత ఏడు సంవత్సరాల లో కల్యాణ లక్ష్మి లబ్ధిదారులు బీసీలు 835, ఎస్సీలు 226, ఎస్టీలు 306, మైనార్టీలు 65, మొత్తం 1432 చెక్కులను అందజేశారు. 2018లో మిషన్ భగీరథ ద్వారా మండలంలో 10646 ఇంటింటికి నల్లా కలెక్షన్ ఇచ్చారు. ఆసరా పింఛన్ల ద్వారా వృద్ధాప్య పింఛన్లు 2203, వితంతుల 2072, వికలాంగుల 400, ఒంటరి మహిళ 152, గీతా కార్మికుల 71, బీడీ కార్మికుల 4, నేత కార్మికుల 16, మొత్తం 4918 పెన్షన్లు వస్తున్నాయి. రైతులు అకాల మరణం చెందితే కుటుంబం రోడ్డు పాలు కాకుండా ప్రభుత్వం రైతు బీమా ద్వారా ఐదు లక్షల రూపాయలను కుటుంబానికి ఆర్థిక సహాయాన్ని2017లో ప్రారంభించింది. మండలంలో రైతు బీమా లబ్ధిదారులు 224 రైతులు చనిపోగా 11 కోట్ల 20 లక్షలు రైతుల కుటుంబాల ఖాతాలలో జమయ్యాయి. రైతులు పంట వేసే వేయడానికి అప్పులపాలు చేయకుండా రైతు బంధు ద్వారా ప్రభుత్వం ఎకరానికి 5000 చొప్పున ఆర్థిక సహాయాన్ని అందజేస్తుంది. మండలంలో రైతులు 12885 గాను రైతు బంధు 87 కోట్ల ఐదు లక్షల 22 వేల 348 రూపాయలు గత నాలుగు సంవత్సరాలుగా ఒక లక్ష 12, 885 మంది రైతుల ఖాతాలలో జమయ్యాయి. ప్రభుత్వ ఆసుపత్రిలో డెలివరీల శాతం పెంచేందుకు కెసిఆర్ కిట్టు పథకాన్ని ప్రవేశపెట్టి మండలంలో గత సంవత్సరం నుంచి 628 కిట్లను అందజేశారు. యాదవుల కులవృత్తి కోసం గొర్రెల పంపకాన్ని 2017 లో ప్రారంభించగా 641 లబ్ధిదారులకు అందజేశారు ఇంకా 250 యూనిట్లు రావాల్సి ఉంది. స్వయం సహకార సంఘాల ద్వారా మహిళలను ఆర్థిక అభివృద్ధిలో ముందుంచేందుకు బ్యాంకు లింకేజీల ద్వారా 705 సంఘాలకు 10 నుంచి 20 లక్షల లోన్లను పావుల వడ్డీకే రుణాలు అందజేస్తున్నారు.

పోలీస్ శాఖ ఆధ్వర్యంలో 5కే రన్

నవతెలంగాణ-చేర్యాల

తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల సందర్భంగా జూన్ 3న ఉదయం 5:30 గంటలకు మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ నుంచి 5కే రన్ నిర్వహిస్తున్నట్లు ఎస్ఐ యూ. భాస్కర్ రెడ్డి బుధవారం తెలిపారు.5కే రన్ కార్యక్రమంలో మండలంలోని యువతీ, యువకులు, ప్రజలు, ప్రజా ప్రతినిధులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

మంత్రి హామీతో సమ్మె తాత్కాలిక విరమణ



నవతెలంగాణ-మెదక్ టౌన్ : రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఇచ్చిన హామీతో ఐకేపీ వీవోఏల సమ్మె తాత్కాలికంగా విరమించడం జరిగిందని సీఐటీయూ జిల్లా అధ్యక్ష, కార్యదర్శి ఏ. మహేందర్ రెడ్డి, బస్వరాజులు తెలిపారు. మెదక్‌లోని కేవల్ కిషన్ భవనంలో శేఖర్ అధ్యక్షతన బుధవారం ఐకేపీ వివోఏల జిల్లా కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఐకేపీ వివోఏలు సమస్యల పరిష్కారం కోసం గత 44 రోజులుగా నిరవధిక సమ్మెను కొనసాగించారన్నారు. చర్చల అనంతరం సాధ్యమైనంతవరకు ఐకేపీ వివోఏల సమస్యలు తొందరగా పరిష్కరిస్తానని మంత్రి హామీ ఇచ్చారన్నారు. కనీస వేతనాలు రూ.26 వేల వేతనం ఇవ్వాలని, సెర్ప్ ఉద్యోగులకు గుర్తించాలని, అలాగే సెర్ప్ నుంచి గుర్తింపు కార్డులు ఇవ్వాలని, గ్రామ గ్రేడింగ్‌తో సంబంధం లేకుండా ప్రతినెల వేతనాలు చెల్లించాలన్నారు. అర్హులైన వివోఏలను సీసీలుగా ప్రమోషన్లు, ఎస్ హెచ్ జి, వివో లైవ్ మీటింగ్స్ రద్దు, జాబ్ చార్ట్‌తో సంబంధంలేని ఆన్లైన్ పనులు తదితర సమస్యలు వెంటనే పరిష్కరించే విధంగా మంత్రి కృషి చేయాలని వారు కోరారు. కొద్దికాలం వేచి చూసి భవిష్యత్ కార్యాచరణను ప్రకటిస్తామన్నారు. 44 రోజులుగా అనేక కష్టాలకోర్చి సమ్మెను జయప్రదం చేసిన ప్రతి ఐకేపీ వివోఏకు విప్లవ జేజేలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐకేపీ వివోఏ జిల్లా కార్యదర్శి స్వరూప, ఉపాధ్యక్షులు శ్రీశైలం, వెంకటేష్, కుమార్, మంజుల, కవిత, దేవి, సురేష్, రేణుక, లలిత, తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ వైర్లను సరి చేసిన అధికారులు

'చేతికందే కరెంట్ తీగలు' కథనానికి స్పందన



నవతెలంగాణ-నార్సింగి

గత రెండు సంవత్సరాలుగా పరిష్కారం కాకుండా ఉన్న విద్యుత్ తీగల సమస్య ఎట్టకేలకు పరిష్కారమైంది. 'చేతికందే కరెంట్ తీగలు' అనే శీర్షికతో ఈ నెల 30వ తేదీన 'నవతెలంగాణ(లో ప్రచురితమైన వార్తా కథనానికి నార్సింగి ఎలక్ట్రికల్ ఏ.ఈ సి.హెచ్ స్వామి స్పందించారు. పంటపోలాల్లో కిందకు వేలాడుతున్న విద్యుత్ వైర్లు రైతులకు గత రెండు సంవత్సరాలుగా ఇబ్బందులకు గురి చేస్తున్నా ఎవరూ పట్టించుకోలేదు. రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను వార్తాకథనంతో నవతెలంగాణ అధికారుల దృష్టికి తీసుకువచ్చింది. ఎఈ సీహెచ్ స్వామి వెంటనే అవసరమైన చోట కొత్త పోల్స్‌ను ఏర్పాటు చేసి విద్యుత్ తీగలను ఎత్తుకు లేపి, కొన్నిచోట్ల తీగలను బిగించి విద్యుత్తు లైను ఎత్తును పెంచారు. దీనిపై పరిసర ప్రాంత రైతులు, నార్సింగి గ్రామ 5వ వార్డ్ సభ్యుడు జమీర్ ఖురేషి లు ఎలక్ట్రికల్ ఏ.ఈ. స్వామికి కృతజ్ఞతలు తెలుపుతూ హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా జమీర్ ఖురేషి మాట్లాడుతూ గత రెండు సంవత్సర కాలం నుంచి ఉన్న సమస్యను కొత్తగా వచ్చిన ఏ.ఈ రైతుల బాధలను అర్థం చేసుకొని, త్వరిత గతిన స్పందించడమే కాక సమస్యను శాశ్వతంగా పరిష్కరించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. తమ సమస్యను ప్రచురించి పరిష్కరింప చేసినందుకు 'నవతెలంగాణ పత్రికకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఏ.ఈ స్వామీ మాట్లాడుతూ విద్యుత్తు సమస్యలు ఏమైనా ఉంటే తన దృష్టికి తేవాలని, వీలైనంత త్వరగా పరిష్కరించడానికి తన వంతుగా కృషి చేస్తానన్నారు.

జూన్ 5న ముదిరాజ్ భవనానికి భూమి పూజ



నవతెలంగాణ-నిజాంపేట

జూన్ 5వ తేదిన ముదిరాజ్ భవన నిర్మాణానికి జూన్ 5వ తేదిన భూమి పూజ నిర్వహించనున్నామని ముదిరాజ్ సంఘం రాష్ట్ర కార్యదర్శి పుట్టి అక్షయ్ కుమార్, జిల్లా అధ్యక్షులు మన్నేగల రామకిష్టయ్యలు తెలిపారు. మండల కేంద్రంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. ముదిరాజుల సంక్షేమం కొరకై రాష్ట్ర ప్రభుత్వం జిల్లా కేంద్రంలో ముదిరాజ్ భవనానికి రెండు ఎకరాల భూమిని కేటాయించిందన్నారు. భూమి పూజ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మంత్రి హరీష్ రావు, ఎమ్మెల్యే పద్మ దేవేందర్ రెడ్డి, ఎమ్మెల్సీ శేరి సుభాష్ రెడ్డి, ఎమ్మెల్యే మదన్ రెడ్డి, ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి, హాజరవుతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమానికి ముదిరాజ్ కులస్తులు పెద్ద ఎత్తున తరలి వచ్చి విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నిజాంపేట మండల ముదిరాజ్ మాజీ అధ్యక్షులు జాల పోచయ్య, ముదిరాజ్ కులస్తులు ఉపాధ్యక్షులు కిష్టయ్య, జాల శ్రీకాంత్, మాసుల శివకుమార్, సంతోష్ కుమార్, స్వామి, బాబు, గడిలస్వామి తదితరులు పాల్గొన్నారు.

పద్మశాలి భవన నిర్మాణానికి స్థలం కేటాయించాలి

జిల్లా కలెక్టర్‌ను కలిసిన పద్మశాలి సంఘం నాయకులు



నవతెలంగాణ-సంగారెడ్డి

జిల్లా పద్మశాలి ఆత్మగౌరవ భవన నిర్మాణానికి స్థలం కేటాయించాలని కోరుతూ జిల్లా పద్మశాలి సంఘం నాయకులు జిల్లా కలెక్టర్ శరత్‌ను కోరారు. సంగారెడ్డి జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ అవరణంలో టీఎస్‌హెచ్‌డీసీ చైర్మెన్ చింతా ప్రభాకర్‌తో కలిసి సంఘం నాయకులు కలెక్టర్ డాక్టర్ శరత్‌ను కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం జిల్లా అధ్యక్షులు గుండు సత్యనారాయణ, సంఘం నాయకులు పాలన్గొన్నారు.

ఆవిర్భావ దినోత్సవ వేడుకల ఏర్పాట్ల పరిశీలన



నవ తెలంగాణ-సిద్దిపేట

పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలో జూన్-2వ తేదిన నిర్వహించే తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకల ఏర్పాట్లను జిల్లా అదనపు కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తో కలిసి జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్ క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. మైదానంలో స్టేజి, వేడుకలను గూర్చి తెలిపేలా ఫ్లెక్సి ఏర్పాటు చేయాలని, మైదానంలో ఏల్ మాదిరిగా వివిపి కారిడార్, జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు, వేడుకలను వీక్షించడానికి వచ్చే ప్రేక్షకులు అందరికి సరిపడే గ్యాలరీలను నిర్మించాలని కాంట్రాక్టర్‌కు తెలిపారు. అందరికి సరిపడే తాగునీటి వసతి కల్పించాలన్నారు. రంగథాంపల్లి అమరవీరుల స్థూపం వద్ద చుట్టూ కలర్లు వేసి, పూలతో అందంగా ముస్తాబు చేయాలన్నారు. మైదానంలో పరేడ్, బందోబస్తు, కార్ పార్కింగ్ లాంటి విషయాలను చూసుకోవాలని తెలిపారు. ఎలాంటి పొరపాట్లు జరగకుండా అందరి సమన్వయంతో వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించే విధంగా ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు.

నవతెలంగాణ 4
సిద్దిపేట
గురువారం 1 జూన్ 2023



సోదర భావంతో కలిసిమెలిసి ఉండాలి



నవతెలంగాణ-నంగునూరు

స్వేచ్ఛ, సమానత్వం, సోదర భావంతో ప్రజలంతా కలిసిమెలిసి ఉండాలని రాజగోపాల్ పేట ఎస్ఐ ఎల్.రాజు గౌడ్ సూచించారు. బుధవారం నంగునూరు మండల పరిధిలోని అంక్షాపూర్ గ్రామంలో పౌర హక్కుల దినోత్సవం సందర్భంగా గ్రామ సభ నిర్వహించారు. గ్రామ సర్పంచ్ పినకేశి శ్రీనివాస్ రెడ్డి అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో ఎవరైనా కులవివక్షత పాటిస్తే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. గ్రామాభివృద్ధి కోసం అందరూ కలిసిమెలిసి ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రెవిన్యూ ఇన్స్‌పెక్టర్ లింగం, పంచాయతీ కార్యదర్శి మల్లిఖార్జున్, పోలీస్ కానిస్టేబుల్ స్వామి, దళిత సంఘాల నాయకులు, అంగన్వాడి టీచర్, రెవెన్యూ, పోలీస్ సిబ్బంది, ఆశావర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

రెండున్నర కిలోల కొవ్వు తొలగింపు





నవతెలంగాణ-దుబ్బాక

రెండేళ్లుగా కడుపునొప్పితో బాధపడుతున్న ఓ వ్యక్తికి దుబ్బాక ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో ఆపరేషన్ చేసి విజయవంతంగా రెండున్నర కిలోల కొవ్వును తొలగించారు. ఆసుపత్రి సూపరింటెండెంట్ డా.హేమరాజ్ సింగ్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. దుబ్బాక మండల పరిధిలోని రామక్కపేట గ్రామానికి చెందిన పుట్ట వెంకటేష్ (40) కడుపు నొప్పితో బాధపడుతూ ఏరియా ఆసుపత్రిలో చేరారు. బాధితునికి వైద్య పరీక్షలు నిర్వహించి హెర్నియాగా నిర్ధారించామన్నారు. డా.హేమరాజ్ సింఘ్ నేతృత్వంలో డా.రాఘవేంద్ర, డా.వినీషా,డా.మల్లికార్జున్,డా. రాకేష్ రెడ్డిలతో కలిసి బుధవారం ఆపరేషన్ నిర్వహించారు. బీజపు కుట్టు ఆపరేషన్ చేసి రెండున్నర కిలోల కొవ్వు సంచిని విజయవంతగా తొలగించారు. ఈ ఆపరేషన్ సుమారు 45 నిమిషాల సమయం పట్టిందన్నారు. ప్రస్తుతం వెంకటేశ్ ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉందన్నారు.ఆసుపత్రి సిబ్బంది ఉన్నారు.

హమాలీ అవతారమెత్తిన ప్రజాప్రతినిధులు

- ధాన్యం బస్తాలు మోసి మానవత్వం చాటారు
- పలువురి అభినందనల వెల్లువ










నవతెలంగాణ-దౌల్తాబాద్

ప్రజా ప్రతినిధి అంటే ఖద్దరు దుస్తులు, ఖరీదైన ఆభరణాలు, కార్లలో తిరిగుతూ పైరవీలు చేయడం గుర్తొస్తాయి. ఇస్త్రీ దుస్తులు నలగకుండా పని చేయించే అధికారదర్పం కూడా వారి సొంతమే. వాటన్నింటికతీతంగా అవసరంలో కార్మికునిగా అవతారమెత్తి పని చేయడమే కాదు... హమాలీగా మారి బస్తాలు సైతం మోయగలమని నిరూపించారు ప్రజాప్రతినిధులు. వాతావరణంలో మార్పులు చోటు చేసుకున్న తరుణంలో... ఐకేపీ కొనుగోలు కేంద్రంలో ధాన్యం తడుస్తుందని రైతులు అధైర్య పడుతున్న సమయంలో హమాలీల కొరత కారణంగా ప్రజాప్రతినిధులు స్పందించారు. హమాలీల అవతారమెత్తి ప్రజలతో శభాష్ అనిపించకున్నారు. మండలంలోని మల్లేశంపల్లి గ్రామ పంచాయతీ పరిధిలో గల శౌరీపూర్‌లో బుధవారం వరి ధాన్యం బస్తాలు తీసుకుపోవడానికి వాహనం వచ్చింది. సరిపోను హమాలీలు లేకపోవడంతో గ్రామ సర్పంచ్ దార సత్యనారాయణ, మండల రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు స్టీవెన్ రెడ్డి హమాలీ అవతారమెత్తారు. ధాన్యం బస్తాలు వాహనంలోకి ఎక్కించారు. హమాలీలతో సమానంగా బస్తాలు మోసి వాహనాన్ని లోడ్ చేసి పంపించారు. వాతావరంలోని మార్పులు కారణంగా వర్ష సూచన ఉండటంతో రైతులకు నష్టం జరగకుండా చూడాలని.. వారు హమాలీలుగా మారి పని చేయడంపై పలువురు అభినందిస్తున్నారు. వారి ఫొటోలు మండల వ్యాప్తంగా సోషల్ మీడియాలో హల్‌చల్ చేస్తున్నాయి.

రైతులెవరూ అధైర్య పడొద్దు

- పీఏసీఎస్ చైర్మన్ కన్నయ్యగారి హరికృష్ణ రెడ్డి



నవతెలంగాణ-తొగుట

ధాన్యం కొనుగోలు విషయంలో రైతులెవ్వరూ అధైర్య పడవొద్దని పీఏసీఎస్ చైర్మన్ కన్నయ్యగారి హరికృష్ణ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ దోమల కొమురయ్య అన్నారు. బుధవారం మండలంలోని గుడికందుల, రాంపూర్, లింగంపేట గ్రామాలలో సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను పర్శిలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అకాల వర్షాలతో వరి ధాన్యం విష యంలో రైతులెవరు అధైర్య పడొద్దన్నారు.ప్రభు త్వం సూచనల మేరకు రైతులు వరి నాట్లను 15 నుంచి 20 రోజులు ముందుకు కుదించి సాగు చేయాలని సూచించారు.ఇలా పంట సమయాన్ని ముందుకు కుదించడం వలన రైతులు అకాల వర్షాలు,వడగళ్ళ వర్షాల బారిన పడకుండా ఉంటా రని తెలిపారు. వడగళ్ళను తట్టుకునే విధంగా విత్తనాలను ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు. అధికారులందరూ సమన్వయంతో పనిచేసి రైతు లకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ధాన్యాన్ని మిల్లర్లకు త్వరితగతిన తరలించేందుకు కృషి చేయాలన్నారు కార్యక్రమంలో మంగ నరసింహులు, గొడుగు అయిలయ్య,రైతులు తదితరులు ఉన్నారు.

జగదేవపూర్ గడ్డ కేసీఆర్ అడ్డ



నవతెలంగాణ-జగదేవపూర్

జగదేవపూర్ గడ్డ కేసీఆర్ అడ్డ అని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పనుగట్ల శ్రీనివాస్ గౌడ్ అన్నారు. జగదేవపూర్ మండల కేంద్రంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పనుగట్ల శ్రీనివాస్‌గౌడ్ ఆధ్వర్యంలో బుధవారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన దశాబ్ది ఉత్సవాలకు ఆయా నియోజకవర్గంలో ఎమ్మెల్యేలు హాజరు అవహతున్నారని తెలిపారు. ఇందులో భాగంగానే జగదేవపూర్‌లో నిర్వహించే ఉత్సవాలకు మా ఎమ్మెల్యే కేసీఆర్ కూడా హాజరై ఉత్సవాలను విజయవంతం చేయాలని కోరుతున్నామని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో జగదేవపూర్ లో కేసీఆర్ కోసం పెద్ద ఎత్తున ఉత్సవాలు జరపడానికి సిద్ధంగా ఉన్నామన్నారు. గతం లో కేసీఆర్ జన్మదినాన్ని పురస్కరించుకుని కేసీఆర్ కప్ క్రికెట్ పోటీలను కూడా నిర్వహించామని తెలిపారు. జగదేవపూర్ అంటే కేసీఆర్ కు అడ్డ అని నిరూపించామని తెలిపారు. మంత్రి హరీష్ రావు, ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి హాజరై జగదేవపూర్ ఉత్సవాలను విజయవంతం చేస్తారని ఆశిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మండల కోఆప్షన్ సభ్యులు ఎక్బల్, మాజీ సర్పంచ్ కర్నాకర్, బిఆరెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు నాగరాజు, ఉపాసర్పంచ్ ల ఫోరమ్ మండల అధ్యక్షుడు బింగి మల్లేష్, మండల పార్టీ ఉపాధ్యక్షుడు బండ శ్రీను, వార్డ్ సభ్యులు మహేష్, బాలనర్సయ్య,పతిమా హలీమ్, నాయకులు నర్సింలు తదితరులు ఉన్నారు.

భవననిర్మాణ కార్మికులకు వైద్య పరీక్షలు



నవతెలంగాణ-తొగుట

తొగుట మండల భవన నిర్మాణ కమిటీ ఆధ్వర్యంలో మండలంలోని ఘణపురం గ్రామంలో బుధవారం భవన నిర్మాణ కార్మికులకు సియెస్సి వారు సంపూర్ణ ఆరోగ్య పరీక్షలు నిర్వహించినారు. కార్యక్రమంలో ముఖ్య అతిదులుగా గ్రామ సర్పంచ్ కుంబాల వెంకటమ్మ,తెలంగాణ ప్రైవేట్ ఉద్యోగుల సంఘం జిల్లా అద్యక్షులు పాగాల రాజిరెడ్డి,మండ ల అద్యక్షులు కంచం స్వామి ఉపాధ్యక్షుడు గంగ నిగల్ల బాల్ రాజు,బీఆర్ఎస్ సీనియర్ నాయకులు కుంబాల శ్రీనిఎస్,భవన నిర్మాణ కార్మికులు పాల్గొన్నారు.

అభివృద్ధి పథంలో తెలంగాణ



నవతెలంగాణ-నంగునూరు

తెలంగాణ రాష్ట్రం ఏర్పడి ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి హరీష్ సారథ్యంలో అభివృద్ధి పథంలో ముందుకు వెళుతూ దేశంలో కూడా ఇలాంటి పాలననే కావాలని ఎదురు చూస్తున్నారని సిద్దిపేట నియోజకవర్గ సమన్వయ కర్త నార్లపురం రాంమోహన్, మండల పరిశీలకులు భూక్యా బిక్షపతి నాయక్, అధ్యక్షులు గోవిందారం రవిలు తెలిపారు. బుధవారం నంగునూరు మండలంలోని దర్గపల్లి, సిద్దన్నపేట గ్రామాలలో బిఆర్ఎస్వీ ఆత్మీయ సమావేశం నిర్వహించారు. తెలంగాణ రాష్ట్రంలో అమలు చేసే సంక్షేమ పథకాలను ఇటు కేంద్ర ప్రభుత్వం ఇతర రాష్ట్రాలు కాపీ కొడుతున్నాయని తెలిపారు. కార్యక్రమంలో సర్పంచులు సీత బాలయ్య,ఎంపీటీసీ బెదురు తిరుపతి,నాయకులు సంగు పురేందర్, దాకూరి భాస్కర్ రెడ్డి,పెంబర్ల నర్సింలు, కోళ్ల నరేందర్ రెడ్డి,బెదురు మల్లేశం,కోళ్ల శ్రీకాంత్ రెడ్డి,బండి మల్లేశం, చిలుకల తిరుపతి రెడ్డి, వంగర మల్ల రెడ్డి, బిఆర్ఎస్వీ నాయకులు కొన్నె సంపత్,పెంబర్ల రమేష్,కోళ్ల నవీన్ రెడ్డి, బెదురు నర్సింలు, రమణ చారి,జైపాల్ రెడ్డి, పూర్ణచందర్ రావు పాల్గొన్నారు. ఆయా గ్రామాల ముఖ్య నాయకులు ఆధ్వర్యంలో దర్గపల్లి గ్రామ అధ్యక్షులుగా జాలిగామ రాజు, సిద్దన్నపేట గ్రామ బీఆర్ఎస్వీ అధ్యక్షులుగా గుండెబోయిన బాలరాజు, 18 మందితో పూర్తి కార్యవర్గంను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

సమయపాలన పాటించని తహసీల్దార్






నవతెలంగాణ-దౌల్తాబాద్

తహసీల్దార్ సమయపాలన పాటించకపోవడంతో ప్రజలు నానా అవస్థలు పడుతున్నా పట్టించుకునే వారే లేకుండాపోయారు. అధికారులు, సిబ్బంది ప్రతి రోజూ ఉదయం పది గంటలకు కార్యాలయానికి రావాలి. బుధవారం ఉదయం 11 గంటలు దాటినప్పటికీ మండల మెజిస్ట్రేట్, తహసీల్దార్, నాయబ్ తహసీల్దార్, సీనియర్ అసిస్టెంట్, ధరణి కంప్యూటర్ ఆపరేటర్స్ కార్యాలయానికి రాలేదు. అధికారుల కోసం ప్రజలు కార్యాలయం వద్ద నిరీక్షించాల్సిన పరిస్థితులు ఏర్పడుతున్నాయి. సిబ్బంది సకాలంలో రాకపోవడంతో పనుల కోసం ప్రజలు రోజుల తరబడి కార్యాలయం చుట్టూ తిరగాల్సిన దుస్థితి నెలకొంటోంది. ముడుపులు ముడితేగాని ఫైలు ముందటికి కదల్వేదని ప్రజలు గుసగుసలాడుతున్నారు. ఉన్నతాధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో మండల అధికారులు ఇష్టారాజ్యాంగా వ్యవహరిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత జిల్లా అధికారులు స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

గ్రామీణ ప్రాంతాల్లో ఫైనాన్స్ సేవలందించాలి



నవతెలంగాణ -దౌల్తాబాద్

మండల కేంద్రంలో ముత్తూట్ మనీ గోల్డ్ లోన్ బ్రాంచ్ కార్యాలయాన్ని బుధవారం ముత్తూట్ మనీ రీజినల్ అడ్మిన్ మేనేజర్ వినయ్ కుమార్ ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దళారుల వద్ద ప్రజలు అధిక వడ్డీలకు బంగారు ఆభరణాలపై లోన్ తీసుకొని మోసపోవద్దన్నారు. ముత్తూట్ మనీలో తక్కువ వడ్డీకి బంగారు ఆభరణాలపై రుణాలు పొందాలని సూచించారు. కార్యక్రమంలో జిల్లా పరిషత్ కో ఆప్షన్ సభ్యులు సయ్యద్ రహిమొద్దిన్, వైస్ ఎంపిపి అల్లి శేఖర్ రెడ్డి, బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు రణం శ్రీనివాస్ గౌడ్,ఇప్ప దయాకర్, గంగాధరి రవీందర్, జనార్దన్ రెడ్డి, చిత్తారి గౌడ్,పంచమి స్వామి, కుమార్,రాజు,రామ స్వామి, సూరంపల్లి ప్రవీణ్ , బ్రాంచ్ మేనేజర్ కరుణాకర్ రెడ్డి, వెంకటేష్, బాల్ రాజ్, నిఖిల్ రెడ్డి తదితరులున్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ



నవతెలంగాణ-బెజ్జంకి

మండల పరిధిలోని బేగంపేట గ్రామానికి చెందిన బుర్ర నిశాంత్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందగా బుధవారం కాంగ్రెస్ పార్టీ మానకొండూరు నియోజకవర్గ ఇంచార్జీ కవ్వంపల్లి సత్యనారాయణ బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. అంతకుముందు కల్లేపల్లి గ్రామంలో మార్నింగ్ వాక్ చేపట్టి గ్రామస్తులతో మాట్లాడారు. మండలాధ్యక్షుడు ముక్కీస రత్నాకర్ రెడ్డి, నాయకులు ఒగ్గు దామోదర్, మంకాల ప్రవీణ్, డీవీ రావు తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ దశాబ్ది ఉత్సవాలను విజయవంతం చేయాలి

- మున్సిపల్ చైర్మన్ ఆకుల రజిత వెంకన్న




నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్

తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని మున్సిపల్ చైర్మన్ ఆకుల రజిత వెంకన్న కోరారు. బుధవారం హుస్నాబాద్ మున్సిపల్ కార్యాలయంలో చైర్మన్ పాలకవర్గంతో అత్యవసర సమావేశాన్ని ఏర్పాటు చేశారు. హుస్నాబాద్ పట్టణంలో జూన్ 2 నుండి 22 వరకు దశాబ్ది ఉత్సవాలను విజయవంతం చేసేలా తీర్మానించారు. తెలంగాణ రాష్ట్రం రాక ముందు, రాష్ట్రం ఏర్పడిన తర్వాత ఏ విధంగా అభివృద్ధి జరిగిందో ప్రజలకు వివరించాలని కోరారు.దశాబ్ది ఉత్సవాలలో పట్టణములోని ప్రధాన కూడలిల వద్ద గల సెంట్రల్ లైటింగ్ పోల్స్ కి , మున్సిపల్ కార్యాలయంలో డిజిటల్ లైటింగ్ ఏర్పాటు, ఫ్లెక్సీలు కట్టుటకు కౌన్సిల్ ఆమోదిస్తూ పాలకవర్గం ఏకగ్రీవంగ తీర్మానం చేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్స్ కొంకట నళిని దేవి , .బోజు రమా దేవి,కోమటి స్వర్ణలత , పెరుక భాగ్య రెడ్డి ,వేణు మ్యాదరబోయిన , గోవిందు రవి , దొడ్డి శ్రీనివాస్ గూళ్ల రాజు ,బొల్లి కల్పన , భూక్య సరోజన , జనగాం రత్న ,బొజ్జ హరీష్ , వాలా సుప్రజ కో- ఆప్షన్ మెంబర్ ఎం.డి.ఆయుబ్ , ఇంచార్జ్ కమీషనర్ ఎస్. సాయిప్రణీత్ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-తొగుట

మండలంలోని ఎంపీడీఓ కార్యాలయంలో వైస్ ఎంపీపీ బాసిరెడ్డి శ్రీకాంత్ రెడ్డి అధ్యక్షతన ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లా డుతూ సీఎం కేసీఆర్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్రంలో అనేక సంక్షేమ పథకాలు అమలు అవు తున్నాయని, దశాబ్ది ఉత్సవాల సందర్భంగా వాటి ని ప్రజలకు వివరించాలని కోరారు. తెలంగాణ అమలవుతున్న సంక్షేమ పథకాలు దేశానికి అవ సరమని అన్నారు.ప్రజా సంక్షేమం కోసం బీఆర్ఎస్ పార్టీ,సీఎం కేసీఆర్ అహర్నిశలు కృషి చేస్తున్నారని తెలిపారు.కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ దోమల కమురయ్య,పిఏసీఎస్ చైర్మన్ హరికృష్ణ రెడ్డి,రైతు బంధు మండల అధ్యక్షుడు బోధనం కనకయ్య, సర్పంచ్ పాగాల కొండల్ రెడ్డి,బొడ్డు నర్సింలు, రాచకొండ మంజుల సత్యనారాయణ, ఇంఛార్జ్ ఎంపీడీఓ శ్రీనివాస్,ఎంపీవో చందన,ఏపీ ఎం ముగ్దుమ్ అలీ,ఏపీవో కిషన్, ఏవో మోహన్, ఏఈఓలు,పంచాయతీ కార్యదర్శులు,నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఏసీపీ రమేష్‌ను సన్మానించిన రాజు



నవతెలంగాణ-గజ్వేల్

ప్రజలకు అందుబాటులో ఉండి అనునిత్యం సేవలందిస్తున్న గజ్వేల్ ఏసీపీ మడత రమేష్ (అసిస్టెంట్ కమిషన్ ఆఫ్ పోలీస్) సేవలు గుర్తించి బుధవారం శ్రీరామకోటి భక్త సమాజం ఆధ్వర్యంలో సీతారాముల ఫొటోతో ఘనంగా సన్మానించారు. అనంతరం రామకోటి రామరాజు మాట్లాడుతూ సమాజం కోసం ఏసీపీ రమేష్ ప్రజల మధ్య ఉండి వారికి సేవలు చేయడంలో రమేష్ కృషి అభినందనీయమన్నారు. ఇలాంటి ఫ్రెండ్లీ అధికారి ఉండడం పోలీసు శాఖకే గర్వకారణమన్నారు. పోలీస్ శాఖలో తనదైన ముద్ర వేస్తూ, ప్రజలకు అందుబాటులో ఉండే అధికారి అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పల్లెపహడ్ మాజీ సర్పంచ్ కొక్కొండ శ్రీనివాస్, అంతునూరి శివకుమార్, లాయర్ మార్కంటి శ్రీనివాస్, వేములవాడ కనకాచారి పాల్గొన్నారు.

పౌర హక్కులపై అవగాహన



నవతెలంగాణ-వర్గల్

పౌర హక్కుల దినోత్సవం సందర్భంగా మండలంలోని మల్లారెడ్డిపల్లి గ్రామంలో ప్రజలకు పోలీసులు పౌర హక్కులపై అవగాహన కల్పించారు. ఈ అవగాహన కార్యమానికి గౌరారం ఎస్ఐ సంపత్ కుమార్, ఏ ఎస్ ఐ రుక్మిణి హాజరై గ్రామ ప్రజలకు పౌరహక్కులపై, చట్టాలపై ప్రసంగించి అవగాహన కల్పించారు. ఈ అవగాహన కార్యక్రమంలో గ్రామ సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు సభ్యులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

స్వయం ఉపాధిపై దృష్టి సాధించాలి

- రాష్ట్ర ఎఫ్ డీసీ చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి



నవతెలంగాణ-జగదేవపూర్

స్వయం ఉపాధిపై మొగ్గు చూపాలని రాష్ట్ర ఫారెస్టు కార్పొరేషన్ వంటేరు ప్రతాప్ రెడ్డి అన్నారు. జగదేవపూర్ మండల కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీ హనుమాన్ ట్రెడర్స్ సిమెంట్ స్టీల్ దుకాణాన్ని యజమానులు ఎల్లేష్, కనకరాజు మరియు భాను ప్రసాద్‌లతో బుధవారం కలసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎవ్వరు కూడా ఖాళీగా ఉండకుండా స్వయం ఉపాధి రంగాలను ఎంచుకుని ఆర్థికంగా ఎదగాలని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో చదువుకున్న నిరుద్యోగులు కన్నవాళ్లకు భారం కాకుండా స్వయం ఉపాధి వైపు మొగ్గు చూపాలని సూచించారు. భవిష్యత్‌ను దృష్టిలో పెట్టుకుని ఉపాధి బాట పట్టి ఆర్థికంగా ఎదగాలని సూచించారు. యువకులు చెడు వ్యసనాలకు అలవాటు పడి తమ బంగారు భవిష్యత్తును పాడు చేసుకోవద్దు అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి అవకాశాలను కల్పిస్తుందని, నిరుద్యోగ యువత ఉపాధి అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం ముఖ్య అతిథులకు శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి బాలేశం గౌడ్, పిఎసిఎస్ ఇంద్రసేనా రెడ్డి, మర్కుక్ జెడ్పీటీసీ మంగమ్మ రామచంద్రం, జగదేవపూర్ సర్పంచ్ లక్ష్మీ శ్రీనివాస్ రెడ్డి, మండల కో ఆప్షన్ ఎక్బాల్, బీ ఆర్ ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్, స్థానిక గ్రామ శాఖ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు బుద్ద నాగరాజు, ఎస్ఐ కృష్ణామూర్తి, గజ్వేల్ మార్కెట్ వైస్ చైర్మన్ ఉపేందర్ రెడ్డి, మండల సర్పంచులు చంద్రశేఖర్, లావణ్య మల్లేష్, రాజేశ్వరి రవి, బిక్షపతి, మంజుల రమేష్, ఉప సర్పంచ్‌ల ఫోరమ్ మండల అధ్యక్షుడు బింగి మల్లేష్, ముద్దిరజ్ సంఘం మండ ల అధ్యక్షుడు రాగుల రాజు, మర్కుక్ మండల అధ్యక్షుడు మేకల కనకయ్య, వార్డ్ సభ్యులు మహేష్, మండల నాయకు లు మాజీ సర్పంచ్ కొంపల్లి కర్ణకర్,నరసింహ రెడ్డి, పరమేశ్వర్, బాలయ్యమహేష్, కొంపల్లి శ్రీనివాస్, ఆంజనేయులు, కర్నాకర్, కనకరాజు, రామచంద్రం, రాజు, తదితరులు పాల్గొన్నారు.

దశాబ్ది ఉత్సవాలను విజయవంతం చేయాలి



నవ తెలంగాణ-దుబ్బాక : జూన్ 2 నుంచి 22 వరకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టత్మకంగా నిర్వహిస్తున్న తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలను విజయవంతం చేయాలని మున్సిపల్ చైర్ పర్సన్ గన్నె వనిత భూమిరెడ్డి కోరారు. బుధవారం దుబ్బాక పుర పాలక సంఘ కార్యాలయంలో కౌన్సిల్ సభ్యులు, అధికారులతో కలిసి సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ ఉత్సవాల్లో ప్రతి ఒక్కరిని భాగస్వామ్యం చేసి విజయవంతం చేయాలని కోరారు. కమిషనర్ పాతూరి గణేష్ రెడ్డి, కౌన్సిలర్లు బంగారయ్య, యాదగిరి, బాలకృష్ణ గౌడ్, మున్సిపల్ సిబ్బంది పలువురు ఉన్నారు.

ఎల్లమ్మ తల్లిని దర్శించుకున్న మాజీ ఎంపీ



నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్

కరీంనగర్ మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్ గౌడ్ బుధవారం హుస్నాబాద్ ఎల్లమ్మ ఆలయాన్ని సందర్శించారు. ఎల్లమ్మ తల్లికి పట్టు వస్త్రాలు సమర్పించి ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో పచ్చిమట్ల శ్రీనివాస్ గౌడ్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బంక చందు, సింగిల్ విండో చైర్మన్ బోలిశెట్టి శివయ్య తదితరులు పాల్గొన్నారు.

దుబ్బాకపై గులాబీ జెండా రెపరెపలాడటం ఖాయం

- బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు జీడిపల్లి రాంరెడ్డి



నవతెలంగాణ-తొగుట

రాబోయే ఎన్నికల్లో దుబ్బాక గడ్డ మీద ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో గులాబీ జెండా ఎగుర వేయడం ఖాయమని మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు జీడిపల్లి రాంరెడ్డి పేర్కొన్నారు. బుధవారం మండలంలోని వెంకట్రావుపేట గ్రామంలో విద్యార్థి, యువజన, సోషల్ మీడియా నూతన కమిటీలు ఎంపిక చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి ఆదేశాల మేరకు మండలంలోని గ్రామాలలో బీఆర్ఎస్ విద్యార్థి, యువజన, సోషల్ మీడియా కమిటీలు వేశామని తెలిపారు. రాబోయే రోజుల్లో దుబ్బాకపై గులాబీ జెండా ఎగురవేయడమే లక్ష్యంగా యువకులు క్రియాశీలకంగా పనిచేయాలని కోరారు. గ్రామ యూత్ అధ్యక్షునిగా ఎంగళి నరేందర్, సోషల్ మీడియా అధ్యక్షునిగా బెజ్జనమైన నవీన్,విద్యార్థి విభాగం అధ్యక్షునిగా రేపాక రాజులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. కార్యక్రమంలో మండల ఎంపీటీసీల ఫోరం అధ్యక్షులు కంకణాల నర్సింలు, సీనియర్ నాయకులు పాత్కుల వెంకటేశం, మండల యూత్ అధ్యక్షులు మాదాసు అరుణ్ కుమార్, పిఏసీఎస్ పాతుకుల బాలేష్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఈదు గళ్ల పర్శ రాములు, ఆత్మ కమిటీ డైరెక్టర్ సూతరి రాములు, యువ నాయకులు అనిల్ కుమార్, పరమేశ్వర రెడ్డి, బండారు రమేష్ గౌడ్, కోల శ్రీకాంత్ గౌడ్, రమేష్ గౌడ్, కృష్ణ, అశోక్, నిఖిల్, సూతారి రాం బాబు, అజాం, పులిగారి గణేష్, భాస్కర్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

చెంచల్‌చెర్వుపల్లి గ్రామంలో పౌర హక్కుల అవగాహన సదస్సు

నవతెలంగాణ-కోహెడ

మండలంలోని చెంచల్‌చెర్వుపల్లి గ్రామంలో రెవెన్యూ అధికారులు, ఎస్సై నరేందర్‌రెడ్డిల ఆధ్వర్యంలో బుధవారం సర్పంచ్ భీంరెడ్డి సత్యవతి రాజిరెడ్డిల అధ్యక్షతన పౌరహక్కుల అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కులం పేరుతో ఇతరులను దూషించరాదని, అలాంటి పరిణామాలకు పాల్పడితే చట్టరీత్యా చర్యలు తప్పవని సూచించారు. అలాగే గ్రామంలో ఇలాంటి సమస్యలు ఉంటే వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు. కులం, మతాలు కాకుండా విద్య మంచిని నేర్పుతుందని ఆ దిశగా విద్యార్థులను విద్యావంతులుగా తీర్చిదిద్దాలన్నారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ అధికారులు, గ్రామస్తులు బాపురెడ్డి, వజ్జపల్లి శ్రీనివాస్, ఎల్లబోయిన వెంకటేష్, జేరిపోతుల మల్లేషం, జేరిపోతుల సంపతి, గుండెల్లి సంతోష్, తదితరులు పాల్గొన్నారు.

నిరుపేదకు చేదోడుగా నిలిచిన బండి మల్లేష్

నవతెలంగాణ-నంగునూరు

నిరుపేదను ఆదుకున్నప్పుడే ఆ భగవంతుడు మనల్ని ఆశీర్వదిస్తాడని నంగునూరు మార్కెట్ కమిటీ డైరెక్టర్ బండి మల్లేష్ యాదవ్ అన్నారు. నంగునూరు మండల పరిధిలోని ఖానాపూర్ గ్రామానికి చెందిన నాగుల తిరుపతి కూతురు వివాహం బుధవారం జరిగింది. ఆ కుటుంబం నిరుపేద కావడంతో తన వంతు సహాయంగా వధూవరులకు పుస్తె మట్టెలను అందజేసి నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా మల్లేష్ యాదవ్ మాట్లాడుతూ నిరుపేదలకు సహాయపడినప్పుడే మనకు మన పిల్లలకు ఆ భగవంతుడు ఆశీర్వదిస్తాడన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు తేలు శ్రీశైలం,గుండెల్లి యాదయ్య, కాయిత కృష్ణమూర్తి,పుట్ట కిష్టయ్య, శనిగరం రాజు, పెంబర్తి శంకరయ్య, బల్ల మల్లేశం, జెట్ట రాజు,తదితరులు పాల్గొన్నారు.

బ్లాక్ మెయిల్ రాజకీయాలతో పబ్బం గడుపుతున్న ఎమ్మెల్యే



నవతెలంగాణ-దుబ్బాక రూరల్

బ్లాక్ మెయిల్ రాజకీయాలతో దుబ్బాక ఎమ్మెల్యే రఘునందన్ రావ్ పబ్బం గడుపుతున్నారని, నమ్మి ఓట్లేసిన ప్రజల ఆకాంక్షలు నెరవేర్చడంలో విఫలమయ్యారని దుబ్బాక మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు బాణాల శ్రీనివాస్ అన్నారు. బుధవారం దుబ్బాక మండలంలోని అప్పనపల్లి గ్రామంలో బూత్ స్థాయి కమిటీలను ఏర్పాటు చేశారు. ఈ కమిటీల్లో దమ్మ వెంకట్ రెడ్డి, వీరబోయిన రమేష్, రైతు కమిటీ అధ్యక్షుడు దమ్మ తిరుపతితోపాటు పలురకాల కమిటీలను నూతనంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వారు మీడియాతో మాట్లాడుతూ దుబ్బాక ఎమ్మెల్యే రఘునందన్ రావ్ ఎన్నికల స్టంట్‌గానే ఓటుబ్యాంక్ రాజకీయాలకు పాల్పడుతున్నారన్నారు. ఇక దుబ్బాక నియోజకవర్గ ప్రజలకు ఉపఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను నెరవేర్చడంలో విఫలమయ్యారన్నారు. రానున్న రోజుల్లో దుబ్బాక ప్రజలు నమ్మే పరిస్థితి లేదన్నారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్, ఎంపీటీసీలు, యువకులు పాల్గొన్నారు.

ప్రతి గ్రామంలో దశాబ్ది ఉత్సవాలు ఘనంగా నిర్వహించాలి

- హుస్నాబాద్ ఎంపీపీ మానస



నవ తెలంగాణ-హుస్నాబాద్ రూరల్

ప్రతి గ్రామంలో తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలని హుస్నాబాద్ ఎంపీపీ లకావత్ మానస అన్నారు. బుధవారం హుస్నాబాద్ మండల పరిషత్ కార్యాలయంలో వివిధ గ్రామాల సర్పంచులు ఎంపీటీసీలు అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక జరిగిన అభివృద్ధిని ప్రజలకు తెలిసేలా కార్యక్రమాలు ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కుమారస్వామి, ఎంపీ ఓ సత్యనారాయణ సర్పంచులు, ఎంపీటీసీలు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

అసమానతలు లేని సమాజం కోసం కృషి చేయాలి



నవతెలంగాణ-దౌల్తాబాద్

పౌర హక్కుల దినోత్సవాన్ని పురస్కరించుకొని గోవిందాపూర్ గ్రామంలో గ్రామ సర్పంచ్ గుడిసె మల్లేశం గౌడ్ అధ్యక్షతన అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి దౌల్తాబాద్ ఏఎస్ఐ సాయిలు, రెవెన్యూ జూనియర్ అసిస్టెంట్ రాజేశ్వర్ ముఖ్య అతిథులుగా హాజరై సమావేశాన్ని ఉద్దేశించి మాట్లాడారు. సమాజంలో నివసిస్తున్న ప్రజలందరూ సమానమని కులమత బేధాలు అసమానతలు లేకుండా అందరూ కలిసిమెలిసి జీవించాలన్నారు. కులం పేరుతో దూషించినా, అవహేళన చేసి మాట్లాడినా ఎస్సీ,ఎస్టీల పైన ఇతర కులాలు అనవసరంగా దాడికి దిగిన వారి పైన ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసును నమోదు చేసే అవకాశం ఉందన్నారు. ఈ దేశంలో అందరూ సమానంగా జీవించేటి హక్కును భారత రాజ్యాంగం కల్పించిందన్నారు. భారత రాజ్యాంగం ప్రకారం పౌరుడు ప్రాథమిక హక్కులు ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు కిషన్, మల్లేశం పాల్గొన్నారు.

రైతు కుటుంబానికి మెదక్ ఎంపీ అండ

- ఎంపీ ఆదుకుంటామని భరోసా
- తక్షణ సహాయం కింద 10వేలు సహాయం
- బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు బాణాల శ్రీనివాస్



నవతెలంగాణ-దుబ్బాక రూరల్

ఆర్థిక ఇబ్బందులతో సోమారపు ఆశయ్య ఆత్మహత్య చేసుకోవడం చాలా బాధాకరమని, వారి కుటుంబానికి మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి ఎల్లప్పుడూ అండగా ఉంటానని హామీ ఇచ్చారని బీఆర్ఎస్ దుబ్బాక మండల పార్టీ అధ్యక్షుడు బాణాల శ్రీనివాస్ అన్నారు. బుధవారం సిద్దిపేట జిల్లా దుబ్బాక మండలం అచ్చుమాయపల్లి గ్రామంలో ఇటీవల ఆర్థిక ఇబ్బందులతో సోమారపు ఆశయ్య అనే రైతు ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ విషయం ఎంపీ దృష్టికి వెళ్లగా రైతు ఆశయ్య కుటుంబాన్ని పరామర్శించి వారి కుటుంబానికి అండగా నిలవాలని దుబ్బాక మండల బీఆర్ఎస్ నాయకులను ప్రజా ప్రతినిధులను ఎంపీ ఆదేశించారు. ఈ సందర్భంగా వారి కుటుంబాన్ని దుబ్బాక బీఆర్ఎస్ నేతలు, ప్రజాప్రతినిధులు కలిసి పరామర్శించారు. తక్షణ సహాయం కింద రూ.10 వేలను వారి కుటుంబానికి అందజేశారు. ఆశయ్య లేని లోటు ఆ కుటుంబానికి తీరని లోటన్నారు. ప్రభుత్వ పరంగా ఎంపీ ఆదుకుంటామని భరోసా కల్పించారన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు పర్స సత్యం, బూత్ కన్వీనర్ సంపతి రాజేందర్, గ్రామ సర్పంచ్ ఉప సర్పంచ్ పర్స దేవరాజ్, వార్డు సభ్యులు, ప్రజా ప్రతినిధులు ఉన్నారు.

దశాబ్ది ఉత్సవాల పోస్టర్‌ను విడుదల చేసిన మంత్రి



నవతెలంగాణ-గజ్వేల్

సీఎం కేసీఆర్ ఆదేశాల మేరకు తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా బీఆర్‌టీయు ఆటో యూనియన్ ముద్రించిన పోస్టర్‌ను ఆర్థిక శాఖ మంత్రి హరీష్ రావు, ఫారెస్ట్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ వంటేరు ప్రతాపరెడ్డిలు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి హరీష్ రావు, ప్రతాప్ రెడ్డిలు మాట్లాడుతూ నియోజకవర్గం పరిధిలో దళిత బంధు అందని ఆటో డ్రైవర్లకు గృహ లక్ష్మీ పథకం కింద మూడు లక్షల రూపాయలు డ్రైవింగ్ లైసెన్స్ లేనటువంటి ఆటో డ్రైవర్లకు ఉచితంగా డ్రైవింగ్ లైసెన్సు ఇప్పిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర అధ్యక్షులు వేముల మారయ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సాగర్ల బాలరాజు యాదవ్ గజ్వేల్ నియోజకవర్గం అధ్యక్షులు అంతని ఆసా, ఎస్.కె ఫరీద్, ఎండి కరీం, ఎండి సూరజ్ సాయిబాబా, పంజాల నరసింహ గౌడ్, రాజు చారి, ఎండి సలీం , ఎర్రోళ్ల శ్రీనివాస్, హమీద్, శ్రీనివాస్ చారి, జీవన్ ,రాజి శ్రీనివాస్, స్వామి , ఎండి షాదుల్ పాల్గొన్నారు.

వరదరాజుపల్లిలో కంటి వెలుగు

నవతెలంగాణ-తొగుట

18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు కంటి పరీక్షలు చేసుకోవాలని వైద్య అధికారి డాక్టర్ రాధకిషన్ తెలిపారు. బుధవారం విలేకరులతో మాట్లాడుతూ మండలంలోని వర్దరాజ్ పల్లి గ్రామంలో గురువారం నుంచి సోమవారం వరకు కంటి వెలుగు శిబిరం కొనసాగుతుందన్నారు. 1,2,5 తేదీలలో 3 రోజుల పాటు గ్రామపంచాయతీ కార్యాలయం లో కంటి పరీక్షలు నిర్వహిస్తారన్నారు. ఈ అవకాశాన్ని 18 సంవత్సరాలు నిండిన గ్రామ ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

బాధిత కుటుంబాలకు పరామర్శ



నవతెలంగాణ -దౌల్తాబాద్

మండల పరిధిలోని కోనాయపల్లి,గువ్వలేగి, శేరిపల్లి బందారం, దీపాయం పల్లి, ఇందుప్రియాల్ గ్రామాల్లో ఇటీవల మృతి చెందిన బాధిత కుటుంబాలను బుధవారం దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి, మాజీ మంత్రి చెరుకు ముత్యం రెడ్డి తనయుడు చెరుకు శ్రీనివాస్ రెడ్డి పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు. అనంతరం స్థానిక విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆపదలో ఉన్న వారికి కాంగ్రెస్ పార్టీ పక్షాన ఎల్లప్పుడూ అండగా ఉంటామని అధైర్యపడొద్దని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దశరథ్ రెడ్డి, సీనియర్ నాయకులు మాజీ ఎంపీటీసీ సర్పంచ్ పడాల రాములు, గొడుగుపల్లి తాజా మాజీ ఎంపీటీసీ మద్దెల స్వామి,బందారం లాలయ్య, సూరంపల్లి ప్రవీణ్,వంజా రమేష్,వడ్డేపల్లి సుధాకర్, యాదవ రెడ్డి,శ్రీనివాస్,నవీన్, సంపత్ రెడ్డి,బుచ్చి రెడ్డి,నర్సింహ రెడ్డి పాల్గొన్నారు.

ఘనంగా పెద్దమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవం



నవతెలంగాణ-వర్గల్

మండలంలోని శాకారం గ్రామంలో పెద్దమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవం ముదిరాజ్ సోదరులు ఘనంగా నిర్వహించారు. ఈ విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమంలో పలు గ్రామాల ప్రజలు పాల్గొన్నారు. అమ్మవారి దయ అందరిపైన ఉంటుందని గ్రామ ముదిరాజ్ సంఘం సభ్యులు చాగంటి కృష్ణ అన్నారు. ఈ కార్యక్రమానికి నాచారం లక్ష్మి నరసింహ స్వామి దేవస్థానం మాజీ చైర్మన్ కొట్టాల యాదగిరి ముదిరాజ్, వర్గల్ మండల ముదిరాజ్ సంఘం అధ్యక్షులు నరసింహులు, తూప్రాన్ మండల్ ముదిరాజ్ సంఘం నాయకులు హిమాంపురం వెంకటన్న, నాచారం ట్రస్ట్ బోర్డ్ మెంబర్ పడిన రాజు, మర్కుక్ మండల ముదిరాజ్ సంఘం నాయకులు పాతూర్ బోయిని కుమార్, డాక్టర్ లింగ సత్యనారాయణ ,డాక్టర్ ములుగు రాజు, మర్కుక మండల యూత్ అధ్యక్షులు లింగ భాస్కర్ ముదిరాజ్‌లు ఈ కార్యక్రమానికి హాజరై అమ్మవారి తీర్థ ప్రసాదాలు ఆశీర్వచనం తీసుకున్నారు. ఈ కార్యక్రమానికి హాజరైన నాచారం లక్ష్మీనరసింహస్వామి ఆలయ మాజీ చైర్మన్ కొట్టాల యాదగిరి ముదిరాజ్ మాట్లాడుతూ గుళ్ళు గోపురాలు నిర్మించుకోవడం ముదిరాజుల ఐక్యతకు నిదర్శనమన్నాడు ముదిరాజులు అన్ని రంగాలలో అభివృద్ధి చెందాలన్నారు.

మాల మహానాడు మండల కమిటీ ఏర్పాటు



నవతెలంగాణ-వర్గల్

మాల మహానాడు జాతీయ నాయకుల ఆధ్వర్యంలో బుధవారం మండల కేంద్రంలో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో వర్గల్ మండల మాల మహానాడు కమిటీ సభ్యులను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా మాల మహానాడు జాతీయ నాయకులు తుమ్మ శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రపంచంలోనే ఎక్కడా లేనివిధంగా బాబాసాహెబ్ అంబేద్కర్ భారత రాజ్యాంగాన్ని రూపొందించారని, ఈ రోజు ప్రతి పేదవాడికి కూడా రాజ్యాంగం ఫలాలు అందుతున్నాయంటే దానికి బాబాసాహెబ్ అంబేద్కర్ త్యాగమేనన్నారు. అలాంటి రాజ్యాంగాన్ని మార్చడానికి కుట్ర జరుగుతుందని దాన్ని ఎదుర్కోవడానికి బాబాసాహెబ్ అంబేద్కర్ వారసులందరు సిద్ధంగా ఉండాలన్నారు. కార్యక్రమంలో నాగరాజు, భూపాల్, రాజు, వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

నిరాశ్రయుల ఆశ్రమంలో అన్నదానం

నవతెలంగాణ-సిద్దిపేట

దండు సాయి శ్రీజ -నితీష్, నాగమల్ల లక్ష్మి - శ్రీకాంత్‌ల వివాహ వార్షికోత్సవ సందర్భంగా పట్టణ నిరాశ్రయుల ఆశ్రమంలో అన్నదానం, మాంచాల శ్రీజ పుట్టినరోజు సందర్భంగా బ్రెడ్, బిస్కెట్లు, పండ్లు పంపిణీ చేసినట్లు వాసవి క్లబ్ ఇన్‌చార్జి.నేతి వేణు కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ అధ్యక్షులు చింత రాజేంద్రప్రసాద్, తొడుపునూరి కృష్ణవేణి, అరవపల్లి హరికిరణ్, కార్యదర్శి చకిలం రవి, శివాని, అంజు కుమార్, లత, ఉమారాణి, గందె శ్రీనివాస్, స్వాతి, రఘు, తొడుపునూరి రాజు, శ్రీవల్లి పాల్గొన్నారు.

దశాబ్ది ఉత్సవాలను ఘనంగా నిర్వహిద్దాం



నవతెలంగాణ-దుబ్బాక

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జూన్ 2 నుండి 22 వరకు ప్రతిష్టాత్మకంగా నిర్వహించతలపెట్టిన దశాబ్ది ఉత్సవాలను ఘనంగా నిర్వహిద్దామని ఎంపీపీ కొత్త పుష్ప లత కిషన్ రెడ్డి కోరారు. బుధవారం దుబ్బాక పురపాలిక కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమీక్ష సమావేశంలో వారు మాట్లాడారు. ఈ దశాబ్ది ఉత్సవాల్లో అన్ని శాఖల అధికారులు ప్రజాప్రతినిధుల సమన్వయంతో ఉండి 20 రోజులపాటు నిర్వహించే పలు రకాల కార్యక్రమాలను విజయవంతం చేయాలని సూచించారు. ఎంపీడీవో భాస్కర శర్మ, ఏఎంసి చైర్పర్సన్ చింతల జ్యోతి కృష్ణ, పిఎసిఎస్ చైర్మన్ శేర్ల కైలాష్, వైస్ ఎంపీపీ అస్క రవి, ఎంపీఓ నరేందర్ రెడ్డి, ఏవో ప్రవీణ్ కుమార్, ఏపీఎం దాకయ్య, ఆయా శాఖల అధికారులు, పలు గ్రామాల సర్పంచ్లు, ఎంపీటీసీలు, జూనియర్ పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

నవతెలంగాణ

ఆర్థిక,వైద్య ఆరోగ్య శాఖ మంత్రిని కలిసిన వైద్య సిబ్బంది

నవతెలంగాణ-తొగుట

మర్యాద పూర్వకంగా వైద్య ఆరోగ్య శాఖ మంత్రిని కలిశామని తెలంగాణ మెడికల్, ప్రజారోగ్య ఉద్యో గుల సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు నక్క రాములు తెలిపారు. బుధవారం విలేకరులతో మాట్లాడుతూ కాంట్రాక్టు వైద్య ఉద్యోగులను క్రమ బద్ధీ కరించిన సందర్భంగా ఆర్థిక, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి హరి శ్ రావు ను మర్యాద పూర్వకంగా కలిసి శాలువతో సన్మానించామని అన్నారు.మంత్రిని కలిసిన వారి లో తెలంగాణ రాష్ట్ర మెడికల్ బోర్డ్ సభ్యులు పాల సాయిరాం,వైద్య ఉద్యోగుల సంఘం నాయకులు వాసుదేవ్,సురేష్,రాజు,వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

నత్త నడకన వడ్ల కొనుగోలు

నవతెలంగాణ-మర్కుక్

రైతులు పండించిన ప్రతి గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని ప్రకటిస్తూ నెలలు గడుస్తున్నా... కొనుగోలు చేయకపోవడం బాధాకరమని కాంగ్రెస్ పార్టీ మర్కుక్ మండల ఉపాధ్యాక్షులు ర్యాకం యాదగిరి అన్నారు. బుధవారం నవతెలంగాణ తో మాట్లాడుతూ మండలంలోని వివిధ గ్రామాలలో ధాన్యం తీసుకోవడం లేదని ఎన్నిసార్లు అడిగినా బస్తాలు, లారీలు లేవని అధికారులు కాకమ్మ కథలు చెబుతున్నారన్నారు. మరోపక్క వరి ధాన్యం తడిసి ముద్ద అవుతున్న ప్రభుత్వం మాత్రం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తోందన్నారు. ఒక బస్తాకు 4కిలోల నుంచి 5 కిలోల వరకు తరుగు తీస్తున్నారని తెలిపారు. వర్షాలకు ధాన్యం తడిసి పోతోంద్నారు. ఇకనైనా ప్రభుత్వం స్పందించి వెంటనే ధాన్యం కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు.

దళితబంధుతో నిరుపేదలకు న్యాయం జరగలేదు

కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి కర్రోల్ల నవీన్

నవ తెలంగాణ - సిద్దిపేట

దళితబంధు కేవలం ఎన్నికల సమయంలో ఓట్ల కోసం మాత్రమేనని, దళితబంధు వల్ల ఏ ఒక్క నిరుపేద దళిత కుటుంబానికి న్యాయం జరగలేదని కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి కర్రోల్ల నవీన్ అన్నారు. బుధవారం సిద్దిపేటలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నిరుపేదలుగా వున్నా కుటుంబాలకు దళితబందు అమలు చేస్తామని హుజురాబాద్ ఎన్నికల సమయంలో హామీ ఇచ్చారని గుర్తుచేశారు. జిల్లా లో మాత్రం గ్రామాలల్లో నివసించే వారికీ ఒక్కరికి కూడా దళితబందు అందలేదని, జిల్లా కేంద్రంలో కొంతమంది కి దళితబందు వచ్చిందనీ, కానీ అది నిరుపేదలకు కాకుండా బిఆర్ఎస్ పార్టీ లో నాయకులు గా వున్నా వారికీ మాత్రం దళితబందు వచ్చిందని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం ఆలోచన చేసి పేద కుటుంబాలను గుర్తుంచి , దళితబందును వారికి అందించాలని డిమాండ్ చేశారు.

దశాబ్ది ఉత్సవాలు ఘనంగా నిర్వహించాలి

నవతెలంగాణ -అక్కన్నపేట

తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలని ఎంపీపీ మాలోత్ లక్ష్మీ బీలు నాయక్, జడ్పిటిసి భూక్య మంగ శ్రీనివాస్ తెలిపారు. మండలంలోని రైతు వేదిక సమావేశ మందిరంలో బుధవారం ఎంపీటీసీలు సర్పంచులు పంచాయతీ కార్యదర్శులు, అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలోని రైతు రైతు వేదికలో క్లస్టర్ పరిధిలోని గ్రామాల రైతులతో సమావేశం ఏర్పాటు చేసి జాతీయ గీతాలాపన ఆలపించాలని సూచించారు. గ్రామంలోని రైతులు మత్స్యకారులు మహిళలు అన్ని వర్గాల ప్రజలు ఊరచెరువు వద్ద ముగ్గులు తోరణాలతో అలంకరించి బతుకమ్మలతో మహిళలు ఉత్సవంగా పాల్గొని తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలను విజయవంతం చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కొప్పుల సత్యపాల్ రెడ్డి, తహసిల్దార్ సంజీవ్ కుమార్, మండల పంచాయతీ అధికారి కవికుమార్, బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు ఎంపీటీసీ పెసరు సాంబరాజు పలు శాఖల అధికారులు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

ఎల్‌బంజేరుపల్లిలో బీఆర్ఎస్ నూతన కమిటీల ఎంపిక

నవతెలంగాణ-తొగుట

యువకులు క్రియాశీలకంగా పనిచేయాలని సర్పం చ్ రాచకొండ మంజుల సత్యనారాయణ అన్నారు. బుధవారం మండలం లోని ఎల్.బంజేరు పల్లి గ్రామంలో బీఆర్ఎస్ గ్రామ కమిటీ ఆధ్వర్యంలో గ్రామ యూత్,విద్యార్థి సోషల్ మీడియా కమిటీల ను ఎంపిక చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లా డుతూ బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు,మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి ఆదేశానుసారం నూతన కమిటీలను ఎంపిక చేశామని తెలిపారు.యూత్ కమిటీ అధ్యక్షులుగా వెంకయ్య గారి స్వామి,ఉపా ధ్యక్షులుగా ఏ.గణేష్, విద్యార్థి విభాగం కమిటీ అధ్యక్షులుగా పి.శ్రీకాంత్,సోషల్ మీడియా అధ్య క్షులుగా పుల్ల యాదగిరి, ఉపాధ్యక్షులుగా లింగం, స్వామిలను ఎన్నుకున్నామన్నారు. మండల యూత్ అధ్యక్షులు అరుణ్ కుమార్, ఉపాధ్యక్షులు బైరారెడ్డి,ప్రధాన కార్యదర్శి బట్టికాడి సురేష్ గౌడ్,కృష్ణ, గ్రామ సీనియర్ నాయకులు మంతురి రమేష్, సత్యనారాయణ, నర్సింహారెడ్డి, గుండెల్లి లక్ష్మి, నరసింహ, వార్డు సభ్యులు పిట్ల గణేష్, మన్నే సత్య నారాయణ, గ్రామ యువకులు శ్రీకాంత్, అశోక్, నవీన్, యాదగిరి, లింగం పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోళ్లలో నిర్లక్ష్యం

- **రోజులు గడుస్తున్నా అధికారుల పొంతన లేని సమాధానాలు**
- **లారీలు లేక రైతులకు అవస్థలు**

నవతెలంగాణ దౌల్తాబాద్

మండలం పరిధిలోని వివిధ గ్రామాల్లో రైతులు పండించిన ధాన్యం సేకరించడం, తరలించడంలో అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. దీంతో రైతులు రోజుల తరబడి వర్షాలకు వడగండ్లకు పోగా మిగిలిన ధాన్యాన్ని కూడా అమ్ముకో లేని పరిస్థితి ఏర్పడి తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. పంట కోత కోసి సుమారు 20 రోజులైనా కొనుగోలులో మాత్రం అధికారులు వేగం పెంచడం లేదు. ఇదేంటని అడిగితే పొంతన లేని సమాధానాలతో అలసత్వం ప్రదర్శిస్తున్నారు. దౌల్తాబాద్ మండలంలోని వివిధ గ్రామాల్లో రైతులు పండించిన ధాన్యం సేకరించడం, తరలించడంలో అధికారుల నిర్లక్ష్యం, అలసత్వంతో వ్యవహరిస్తున్నారు. దీంతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. పంట కోత కోసి సుమారు 20 రోజులైనా



అధికారులు కొనుగోలు చేయడం లేదు. మూడు రోజులుగా కురుస్తున్న వర్షాలకు ఆయా గ్రామాల్లోని కల్లాల్లో ధాన్యం నిల్వలను కాపాడుకునేందుకు రైతులు పడరానిపాట్లు పడుతున్నారు. వాన పట్టలు కప్పుకోవడం, అవి కాస్తా గాలికి గల్లంతయితున్నాయి. మండల పరిధిలో వివిధ గ్రామాలలో 25 వేల బస్తాల ధాన్యం సేకరణకు సిద్ధంగా ఉన్నట్లు సమాచారం. ధాన్యం తరలించడానికి సుమారు 50 లారీలు కావాల్సి ఉండగా, బుధవారం ఒక్కలారీ మాత్రమే వచ్చింది. ధాన్యం కొనుగోలులో లోపించిన పారదర్శకత దౌల్తాబాద్‌లో నిర్వహిస్తున్న ధాన్యం కొనుగోలులో టోకెన్ ఇచ్చిన రైతుల ధాన్యం కాకుండా కొనుగోలు కేంద్రం నిర్వాహకులు వారికి ఇష్టం వచ్చిన పతార ఉన్న రైతుల నుంచి ధాన్యం సేకరిస్తున్నారు. అకాల వర్షాలు పడుతుండడంతో ముందస్తుగా టోకెన్ పొందిన రైతులు కూడా తమ తమ ధాన్యాన్ని అమ్ముకోవడానికి కల్లాల్లో ధాన్యాన్ని కంటికి రెప్పలా కాపాడుకుంటూ పస్తులుంటూ పడిగాపులు కాస్తున్నారు. ముందుగా టోకెన్ ఇచ్చిన రైతుల వద్ద నుండి కాకుండా వేరే రైతుల నుంచి ధాన్యాన్ని సేకరిస్తుండడం పట్ల టోకెన్ ఉన్న బాధిత రైతు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇదేంటని సంబంధిత అధికారులను అడిగితే అకాల వర్షాల వల్ల ధాన్యం కొనుగోలు, సేకరణలో రైస్ మిల్లర్లు సహకరించడంలేదంటూ ఏదో ఒక సమాధానం చెబుతూ అలసత్వం ప్రదర్శిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు.

దశాబ్ది ఉత్సవాల మీద ఉన్న శ్రద్ధ దళితబంధుపై లేకపాయె

డీబీఎఫ్ జాతీయ కార్యదర్శి పి.శంకర్

నవ తెలంగాణ రాయపోల్

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి దశాబ్ది ఉత్సవాలపై ఉన్న శ్రద్ధ దళిత బంధు, ధాన్యం కొనుగొలు, డబుల్ బెడ్ రూమ్ పథకాల అమలుపై లేదని, రెండు సంవత్సరాలుగా నిలిపివేసిన దళిత బంధు పథకాన్ని యుద్ధప్రాతిపదిక అమలు చేయాలని దళిత బహుజన ఫ్రంట్ జాతీయ కార్యదర్శి పి.శంకర్ డిమాండ్ చేశారు. బుధవారం రాయపోల్ మండలం కృష్ణా సాగర్ గ్రామంలో దళిత కుటుంబాల పరిస్థితులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం రాష్ట్రంలోని దళితులకు అన్యాయం చేస్తున్నారు. మూడెకరాల భూమి, దళిత బంధు, ఎస్సీ కార్పొరేషన్ ఇలా ఎన్నో హామీలను ఇచ్చి అమలు చేయడం లేదన్నారు. ఎస్సీ కార్పొరేషన్ నిధులను పక్కదారి పట్టిస్తున్నారు. కృష్ణా సాగర్ గ్రామంలో దళితులను కలిసి దళిత బంధు పై అరా తీయగా ఎవ్వరికి రాలెదన్నారు. ఇళ్లులేక గుడిసెలో జీవిస్తున్నామని కొప్పుల స్వరూప ఆవేదన వ్యక్తం చేశారు. తన పెన్షన్‌ను పంటరుణం కింద బ్యాంకు వాళ్లు తీసుకుంటున్నారని సొక్కం నర్సమ్మ అనే వృద్ధురాలు వాపోయారు. దళితబంధు పథకం దళితుల జీవితాలలో మార్పుకు దోహదం చేస్తుందని, ఆర్థికంగా అభివృద్ధి చెంది స్వయం గౌరవంతో జీవిస్తు తద్వారా దళితుల సాధికరతకు బాటలు వెస్తుందని ఎన్నో గొప్పలు చెప్పిన ప్రభుత్వం గత రెండు సంవత్సరాలుగా దళిత బంధు పథకం అమలుకు ఒక్క అడుగు కూడా ముందుకు పోవడం లేదన్నారు. మొదటి దశలో ప్రతి నియోజకవర్గంలో 100 మందికి ఇచ్చి పథకం అమలును అవినీతి సాకుతో నిలిపివేయడం తగదన్నారు. లబ్ధిదారుల ఎంపికను ఎమ్మెల్యే నుంచి తప్పించి ఆన్ లైన్ విధానం ద్వారా లబ్ధిదారులను ఎంపిక చేయాలన్నారు. ఈ విధానం వల్ల ప్రజా ప్రతినిధుల, దళారుల జోక్యం తగ్గుతుందన్నారు. ఇప్పటికే లబ్ధిపొందిన లబ్ధిదారులను నిరంతరం పర్యవేక్షించాలన్నారు. సర్పంచ్‌లు, రాజకీయ నాయకులు లబ్ధిదారుల నుంచి తక్కువ ధరకు వాహనాలను, వరికొత మిషన్లు, ట్రాక్టర్లను కొనుగోలు చేస్తున్నారన్నారు. దీంతో తిరిగి ఉపాధి కోల్పోతున్నారన్నారు. దళిత బంధుకు 2023-24 ఆర్థిక సంవత్సరంలో కేటాయించిన రూ.17,700 కోట్లను వచ్చే అసెంబ్లీ ఎన్నికల కంటే ముందే ఖర్చు చేయడానికి ప్రణాళికలు రూపొందించాలని డిమాండ్ చేశారు. పథకం అమలులో ప్రభుత్వం నిర్లక్ష్యం, వివక్షతలను విడనాడాలన్నారు. దళిత బంధు అమలు కోసం ఉద్యమం చేపడతామని హెచ్చరించారు. దళితబంధు పథకానికి కృష్ణాసాగర్‌ను ఎంపిక చేయాలన్నారు. కృషిసాగర్ గ్రామంలో మొత్తం దళితులే ఉన్నందున దళిత బంధు కింద ఎంపిక చేయాలని శంకర్ డిమాండ్ చేశారు. కార్యక్రమంలో డిబిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి దాసరి ఎగొండ స్వామి,జిల్లా ప్రధాన కార్యదర్శి బ్యాగరి వేణు ,గ్రామ నాయకులు రామచందర్ పాల్గొన్నారు.

వసతి గృహాలలో చేరడానికి దరఖాస్తుల ఆహ్వానం

నవ తెలంగాణ - సిద్దిపేట

సిద్దిపేట సాంఘిక సంక్షేమ శాఖ పరిధిలో ఉన్న 9 బాలుర, ఐదు బాలికల హాస్టల్లో చేరడానికి విద్యార్థుల నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు సహాయ సాంఘిక సంక్షేమ అధికారి మల్లేశం తెలిపారు. బుధవారం ఆయన మాట్లాడుతూ బడుగు, బలహీన వర్గాల కుటుంబాలకు చెందిన, ఎస్సీ, ఎస్టీ, బీసీ , మైనారిటీ , ఆర్థికంగా వెనుకబడిన వర్గాల విద్యార్థులు మూడవ తరగతి నుండి పదవ తరగతి వరకు హాస్టల్లో చేరవచ్చని అన్నారు. బాలురులకు సంబంధించిన ఇంటిగ్రేటెడ్ హాస్టల్ లో(సిద్దిపేట) 160, ఇంటిగ్రేటెడ్ హాస్టల్ (దుబ్బాక) 150, చిన్నకోడూర్ లో 83, పాలమాకులలో 42, బెజ్జంకి లో 76, శనిగరంలో 66, దౌల్తాబాద్ లో 56, హుస్నాబాద్ లో 63, బాలికల కోసం ఆనంద నిలయం సిద్దిపేటలో 53, సిద్దిపేటలో 51, గట్ల మల్యాలలో 25, హుస్నాబాద్ లో 74, దుబ్బాకలో 100 సీట్లు ఖాళీలు ఉన్నాయని తెలిపారు. విద్యార్థులు నేరుగా హాస్టళ్లకు వచ్చి చేరవచ్చు అని తెలిపారు. ఆసక్తిగల విద్యార్థులు సద్వినియం చేసుకోవాలని అన్నారు. ప్రతి విద్యార్థికి నోట్ బుక్స్, పాఠశాల ద్వారా పాఠ్య పుస్తకాలు, బెడ్డింగ్ మెటీరియల్ (బెడ్ షీట్ అండ్ కార్పెట్ మరియు మంచాలు, కంచాలు, కటోరాలు, నాలుగు జతల బట్టలు, ఉలెన్ రగ్గులు, స్వెటర్స్ , మంకీ క్యాప్స్, ప్రతినెల కాస్మెటిక్ చార్జెస్ ఇవ్వబడనని, డైనింగ్ టేబుల్ భోజన వసతి, ప్రతి నెల వైద్యులచే ఆరోగ్య పరీక్షలు నిర్వహించబడుననీ, స్కూల్ బ్యాగ్స్ ఇవ్వబడుననీ, స్పోర్ట్స్ షుఉ, నార్మల్ షుఉ, పదో తరగతి విద్యార్థులకు ఆల్ ఇన్ వన్ ఇవ్వడం జరుగుతుందన్నారు. వివరాలకు 9000019730 ను సంప్రదించాలని కోరారు.

అప్పుల బాధతో వ్యక్తి ఆత్మహత్య

నవతెలంగాణ -పాపన్నపేట

అప్పుల బాధలు, ఆర్థిక ఇబ్బందులతో తాళలేక ఓ వ్యక్తి పురుగు మందు తాగి చికిత్స పొందుతూ మృతి చెందిన సంఘటన మండలంలోని డాక్యా తండాలో బుధవారం చోటు చేసుకుంది. ఎస్ఐ విజయకుమార్ కథనం ప్రకారం... డాక్య తండాకు చెందిన మునోత్ లక్ష్మణ్(27) వ్యవసాయం చేసుకుంటూ కుటుంబాన్ని పోషిస్తున్నాడు. తన చెల్లెళ్లు, అతని వివాహల నిమిత్తం అప్పులయ్యాయి. దీంతో అప్పులు తీర్చలేక, ఆర్థిక ఇబ్బందులతో తరచూ ఇంట్లో బాధ పడుతుందేవాడు. ఈ క్రమంలో మే 26న ఇంటి నుండి బయటకు వెళ్లాడు. తండా శివారులోని అటవీ ప్రాంతంలో గుర్తు తెలియని పురుగు మందు సేవించి అక్కడే పడి ఉన్నాడు. దీంతో అటుగా వెళ్లిన స్థానికులు గమనించి కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. వారు అక్కడికి చేరుకుని చికిత్స నిమిత్తం మెదక్ ఏరియా ఆస్పత్రికి తరలించి మెరుగైన చికిత్స నిమిత్తం అక్కడే ఓ ప్రైవేటు ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ బుధవారం ఉదయం మృతి చెందాడు. భార్య మంజుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు..

ద్విచక్ర వాహనాలు ఢీ..
ఇద్దరికి స్వల్ప గాయాలు

నవ తెలంగాణ-దుబ్బాక

ఎదురెదురుగా రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొని ఇద్దరికి స్వల్ప గాయాలయిన ఘటన దుబ్బాక పురపాలిక కేంద్రంలో బుధవారం జరిగింది. 108 అంబులెన్స్ పైలెట్ ఏ.ప్రభాకర్,ఎన్ ఎల్లప్ప తెలిపిన వివరాలు... దుబ్బాక పట్టణ కేంద్రానికి చెందిన వస్త్ర వ్యాపారి ఇంగు నాగభూషణం (55) రిజిస్ట్రేషన్ ఆఫీసుకు పని మీద వెళ్తున్నాడు. మండల పరిధిలోని పెద్ద గుండవెల్లి గ్రామానికి చెందిన దేవి రెడ్డి (35) దుబ్బాక వైపు వస్తున్న క్రమంలో రెడ్డి ఫంక్షన్ హాల్ సమీపంలో వీరిరువురి ద్విచక్ర వాహనాలు ఎదురెదురుగా ఢీకొన్నాయి. కిందపడ్డ ఇరువురికి స్వల్ప గాయాలయ్యాయి. బాధితులను 108 అంబులెన్స్ లో దుబ్బాక ఏరియా ఆసుపత్రికి తరలించామన్నారు.

బాలలకు విద్యతో పాటు స్వీయ రక్షణ అవసరం

నవ తెలంగాణ రాయపోల్

బాలలకు విద్యతో పాటు స్వీయ రక్షణ, శారీరక ఎదుగదల ఎంతో అవసరమని, ప్రస్తుత సమాజంలో ఎదురయ్యే సమస్యలను ఎదుర్కోవడానికి కరాటే ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని జిల్లా బాలల సంక్షేమ సమితి సభ్యులు, జాతీయ యువజన అవార్డు గ్రహీత దేశబోయిని నర్సింలు అన్నారు. బుధవారం రాయపోలు మండల కేంద్రంలో సమ్మర్ క్యాంప్ క్రీడా శిబిరాలు ముగిశాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా యువజన సంక్షేమ, క్రీడల శాఖ సహకారంతో కరాటే, వాలీబాల్ ఉచిత సమ్మర్ క్యాంపు క్రీడలు నిర్వహిస్తున్నామని తెలిపారు. యువతకు క్రీడాకారులకు విద్యార్థులకు బాలలకు విద్యతో పాటు స్వీయ రక్షణ ప్రస్తుత సమాజంలో ఎదురయ్యే సమస్యలను ఎదుర్కోవడానికి కరాటే ఎంతో ఉపయోగకరం అన్నారు. తల్లిదండ్రులు వారిని ప్రోత్సహించాలని సూచించారు. బాలలు గొప్ప ఆశయం ఏర్పార్చుకొని సాధన దిశలో ప్రయాణించాలని చెడు అలవాట్లకు లోనుకావద్దని చిన్నచిన్న విషయాలకు క్రుంగిపోయి ఆత్మహత్యలకు పలుపడవద్దన్నారు.వేసవి శిబిరంలో వాలీబాల్, కరాటేలో మెలుకువలు నేర్చుకొని పరిణితి సాధించి జిల్లా, రాష్ట్ర జాతీయ స్థాయిలో మంచిపేరు తేవాలన్నారు.కరాటే అసోసియేషన్ నిర్వాహకులు మాట్లాడుతూ ప్రతి రోజు ఉదయం 6 గంటల నుంచి 8 గంటల వరకు ప్రత్యేక శిబిరం తరగతులు నిర్వహించి విద్యార్థులకు నేర్పించడం జరిగిందన్నారు. ఈ అవకాశాన్ని విద్యార్థులు యువత క్రీడాకారులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో కరాటే శిక్షకులు నరేందర్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.